# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ · జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01  సంచిక : 351,  ఎడిటర్: మార్పు సాయి కుమార్  పేజిలు : 08,  వెల రూ. 5రూ/  గురువారం -24 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## 13 ఏళ్లకే కంపెనీకి సీఈవో.. కేరళ బాలుడి విజయగాథ..!



న్యూఢిల్లీ : ఆదిత్యన్ జీవితం అందరికీ ఆదర్శవంతంగా మారింది. పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకుని జీవితంలో విజయం సాధించాడు. అతడు కేరళ రాష్ట్రంలోని తిరువల్లాలో జన్మించాడు. ప్రస్తుతం దుబాయ్ లో నివసిస్తున్నాడు. ఐదేళ్ల వయసులోనే అతడికి కంప్యూటర్ పై ఆసక్తి పెరిగింది. దానికి కారణం అతడికి తక్కువ మంది స్నేహితులు ఉండడమే. దీంతో అతడు టెక్నాలజీతో స్నేహం చేశాడు. దానిలో మెళకువలను నేర్చుకున్నాడు. సరదాగా మొదలైన ఆ ప్రయాణం అతడిని విజయ తీరాలకు చేర్చింది.ఆదిత్యన్ ముందుగా యూట్యూబ్ లో ఆటలు నేర్చుకున్నాడు. స్పెల్లింగ్ బీస్ లో పాల్గొనేవాడు. అనంతరం కోడింగ్ , డిజైనింగ్ పై ఆసక్తి పెరిగి, వాటిలో నైపుణ్యం సాధించాడు. దాదాపు ఆరేళ్ల వయసులోనే మిగతా.. 2లో

## పహల్గాం ఉగ్ర దాడి: తృటిలో బయటపడ్డ కేరళ జడ్జిలు, ఎమ్మెల్యేలు



- పర్యటన నిమిత్తం వెళ్లిన బృందం ప్రస్తుతం శ్రీనగర్‌లో క్షేమం
- దాడిలో కేరళకు చెందిన పర్యాటకుడు ఎన్. రామచంద్రన్ మృతి
- కేరళ బృందాన్ని, మృతుడి కుటుంబాన్ని సురక్షితంగా తరలించేందుకు ప్రభుత్వ ఏర్పాట్లు
- దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల వేట ముమ్మరం

న్యూఢిల్లీ : జమ్ము కశ్మీర్ పర్యటనలో ఉన్న కేరళకు చెందిన పలువురు ప్రముఖులు నిన్న పహల్గాంలో జరిగిన ఘోర ఉగ్రవాద దాడి నుంచి తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. కేరళ హైకోర్టు న్యాయమూర్తులు, శాసనసభ్యులతో మిగతా.. 2లో



# కశ్మీర్ లో ముష్కరుల కోసం కొనసాగుతున్న భారీ వేట...

### ఇక పాకిస్థాన్ ఖేల్ ఖతం.. సంచలన నిర్ణయం దిశగా ప్రధాని మోదీ..

- కాశ్మీర్, పీఓకే ప్రాంతంలో ఉగ్రవాదుల ఏరివేతకు రంగం సిద్ధం
- ఉగ్రమూకల కోసం వేట మొదలు పెట్టాయి.
- మోదీ చర్య పాకిస్తాన్ కు ప్రత్యక్ష హెచ్చరిక
- సర్జికల్ స్ట్రైక్స్‌లో 500 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చారు.
- పాకిస్తాన్‌లో భయానక వాతావరణం నెలకొంది






న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్ర మూకలు జరిపిన ఘాతుకానికి దేశం ఉలిక్కి పడింది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన మారణ హోమానికి అభం శుభం తెలియని 28 మంది పర్యాటకులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నారు. మిగతా... 2లో

- సైనిక దుస్తుల్లో వచ్చిన టెర్రరిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు
- దాడి సమయంలో ఉగ్రవాదులు కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకున్నారు
- ఉగ్రవాదులు జరిపిన మారణహోమానికి అభం శుభం తెలియని 28 మంది పర్యాటకులు మృతి
- మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నారు.
- గతంలో 2016లో భారత సైనిక స్థావరంపై ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డారు.

## రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్.. వారికి ఒక్క పూట మాత్రమే పని



హైదరాబాద్ : తెలంగాణలో ఎండలు బెంబేలెత్తి స్తున్నాయి. గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు అధికంగా పెరగడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అటు రాష్ట్రంలోని ఉద్యోగులు, కార్మికులు సైతం ఎండలో విధులు నిర్వర్తిం చేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తెలంగాణలోని పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు, కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ సర్కార్. ఎండల్లో విధులు నిర్వర్తిం చడంలో గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడతున్నట్లు మిగతా.. 2లో

## బీజేపీ నేత పరువు నష్టం కేసు.. హైకోర్టు మెట్లెక్కిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి!

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు
- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం కేసు కొట్టివేయాలని అభ్యర్థన
- ఎన్నికల ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు వేసిన దావా
- కోర్టు హాజరు నుంచి మినహాయింపు,




- మధ్యంతర ఉత్తర్వులు కోరిన సీఎం
- పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం

## ఉగ్రవాదులను వేటాడి మట్టుబెట్టాలి..




## ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి హతమార్చడం దారుణం: ఒవైసీ

- పహల్గామ్ ఉగ్రదాడిపై ఎంఐఎం అధినేత ఒవైసీ స్పందన
- దాడికి నిఘా వైఫల్యమే కారణమని తీవ్ర ఆరోపణ.
- కేంద్రం జవాబుదారీతనం వహించాలని డిమాండ్



హైదరాబాద్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన భయానక ఉగ్రవాద దాడి ఘటనపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఈ దాడి పూర్తిగా నిఘా వైఫల్యం వల్లే జరిగిందని ఆయన ఆరోపించారు. మిగతా.. 2లో

## శ్రీనగర్ నుంచి అమాంతం పెరిగిన టిక్కెట్ ధరలు..

### రామ్మోహన్ నాయుడు కీలక ఆదేశాలు




అమరావతి : జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి విమాన ప్రయాణ ఛార్జీలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. విమాన టికెట్ ధరలను విపరీతంగా పెంచవద్దని అన్ని విమానయాన సంస్థలకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఉగ్రదాడి అనంతరం శ్రీనగర్ నుంచి ప్రధాన నగరాలకు విమాన టికెట్ల మిగతా.. 2లో

## ప్రముఖ వ్యూహకర్తతో జగన్ మంత్రాంగం - 2019 ఫార్ములా రిపీట్..!!




మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీని తిరిగి క్షేత్ర స్థాయి నుంచి పూర్తి స్థాయి లో బలోపేతం చేయటం పైన ఫోకస్ చేసారు. తాజాగా జరిగిన పీఏసీ సమావేశంలోనూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ సభ్యత్వం.. భీమా సదుపాయం గురించి పార్టీలో కసరత్తు కొన సాగుతోంది.

## ప్రశాంతంగా ముగిసిన జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు



హైదరాబాద్ : : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమ వారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం పోలింగ్ శాతం 78.57 గా నమోదైంది. ఉదయం ప్రారంభమైన ఓటింగ్ నిరాట oకంగా కొన సాగింది. 2లో

## ఉగ్రదాడిలో ఆంధ్రావాసుల దుర్మరణం.. సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి : : పహల్గాం లో ఉగ్రదాడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అందులో ఒకరు విశాఖపట్నం కు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ చంద్రమౌళి కాగా.. మరొకరు నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మధుసూదన్ ఉన్నారు. ఈ మేరకు ఇవాళ వారి మృతి పట్ల మిగతా.. 2లో

# వారిని కాలగర్భంలో కలిపేస్తాం.. సీఎం చంద్రబాబు హెచ్చరిక

### 53 చోట్ల కత్తిపోట్లు.. ఆ కిరాతకుల్ని వదిలిపెట్టం: సీఎం చంద్రబాబు

- ఒంగోలులో నిన్న టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య
- అమ్మనబ్రోలు గ్రామానికి వచ్చిన చంద్రబాబు
- వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు పరామర్శన చంద్రబాబు




ఒంగోలు: తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యోదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మన బ్రోలుకు వెళ్లిన ముఖ్యమంత్రి.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మిగతా.. 2లో

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం సహకరించింది: కేటీఆర్

- ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- సభా స్థలిని పరిశీలించిన కేటీఆర్, భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేదని, 200 జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నామన్న కేటీఆర్
- సభలో కాంగ్రెస్, బీజేపీలపై కేసీఆర్ ప్రసంగిస్తారని వెల్లడి
- పహెల్గాం ఉగ్రదాడి మృతులకు బీఆర్ఎస్ నేతల నివాళి



హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటివరకు సహకరించిందని, సభ ముగిసే వరకు ఇదే సహకారం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. ఇది ప్రభుత్వ వ్యతిరేక మిగతా.. 2లో

# రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్.. వారికి ఒక్క పూట మాత్రమే పని

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఒక్క పూట విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగాయని.. మండుటెండలో విధులు నిర్వర్తించడం కష్టంగా ఉందని కార్మిక సంఘాలు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించాయి. తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్క పూట విధులకు అనుమతించాలని కోరాయి. అయితే కార్మిక సంఘాల విజ్ఞప్తిని దృష్టిలోకి తీసుకున్న ప్రభుత్వం.. వాతావరణ పరిస్థితులను బట్టి పని సమయాలు సర్దుబాటు చేయాలని సూచించింది. ప్రస్తుతం తెలంగాణలోని పంచాయతీల్లో దాదాపు 50-60 వేలకు పైగా ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. వీరు గ్రామ పంచాయతీలో అనేక రకాల విధులు నిర్వహిస్తారు. గ్రామంలో వీధులు శుభ్రం చేయటం, చెత్త సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించడం, డ్రైనేజీలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లడం వంటి పనులు చేస్తారు. నీటి ట్యాంకర్లు, ట్రాక్టర్లు నడపడం, నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించడం, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలలో మొక్కలకు నీరు పోయడం, ఇంటి పన్ను, ఇతర పన్నుల బిల్లులు వసూలు చేయటం చేస్తారు.పంచాయతీల్లోని మల్టీ పర్పస్ వర్కర్లు ప్రస్తుతం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. జీతాలు టైమ్ కు పడక నానా ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల ఒక్కొక్కరిపై పని భారం ఎక్కువగా ఉంటోంది. చాలా మంది కార్మికులు ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ వారిని రెగ్యులర్ చేయలేదు.

## 13 ఏళ్లకే కంపెనీకి సీఈవో.. కేరళ బాలుడి విజయగాథ..!

మొదటి పేజి తరువాయి

హెచ్ టీఎంఎల్, సీఎస్ఎస్ తదితర కోడింగ్ భాషలను నేర్చుకోవడం ప్రారంభించాడు. టెక్నాలజీపై ఉన్న ఇష్టమే అతడిని ప్రపంచంలో ప్రత్యేకమైన వ్యక్తిగా నిలబెట్టింది. కోడింగ్ నేర్చుకున్న తర్వాత తొమ్మిదేళ్ల వయసులో ఆదిత్యన్ తన మొదటి ఆండ్రాయిడ్ యాప్ ను తయారు చేశాడు. అది విజయవంతంగా పని చేయడంతో అతడిలో ఆత్మవిశ్వాసం పెరిగింది. అది ప్రయాణానికి ప్రోత్సాహం అందజేసింది. చిన్నపిల్లవాడి సాంకేతిక నైపుణ్యానికి అందరూ ఆశ్చర్యపోయారు. ప్రస్తుతం ఐఫోన్ లో ఉపయోగించే సాఫ్ట్ వేర్ కోసం ఒక యాప్ ను డెవలప్ చేయాలని ఆదిత్యన్ ఆకాంక్షిస్తున్నాడు.యాప్ ను తయారు చేయడంతోనే ఆదిత్యన్ ఆగిపోలేదు. ఏ క్రేజ్ అనే పేరుతో యూ ట్యూబ్ చానల్ ను కూడా నిర్వహిస్తున్నాడు. దీని ద్వారా టెక్నాలజీ, కోడింగ్ గేమింగ్, వెబ్ డిజైనింగ్ గురించిన సమాచారాన్ని తన యూజర్లకు తెలియజేస్తారు. ఇతడి యూట్యూబ్ కు అనేక మంది సబ్ స్క్రైబర్లు ఉన్నారు. ట్రైనెట్ సొల్యూషన్స్ అనే సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ కంపెనీని తన స్నేహితులతో కలిసి స్థాపించాడు. అది కూడా కేవలం 13 ఏళ్ల వయసులోనే కావడం విశేషం. ఈ కంపెనీ ఇప్పటి వరకూ 12 మంది క్లయింట్ల కోసం ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. ప్రపంచ వ్యాప్తంగా తన కంపెనీ విస్తరించడమే ఆదిత్యన్ రాజేష్ లక్ష్యం.

## పహల్గాం ఉగ్ర దాడి : తృటిలో బయటపడ్డ కేరళ జడ్జిలు, ఎమ్మెల్యేలు

మొదటి పేజి తరువాయి

కూడిన ఈ బృందం సురక్షితంగా ఉన్నట్లు కేరళ ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. వివరాల్లోకి వెళితే, కేరళ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిల్ కే నరేంద్రన్, జస్టిస్ పీజీ అజిత్ కుమార్, జస్టిస్ జి. గిరీష్‌తో పాటు ఎమ్మెల్యేలు ముకేశ్, కేపీఏ మజీద్, టి. సిద్ధిక్, కె. అన్సాలన్ ఇటీవల జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లారు. పహల్గాం సమీపంలో ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన సమయంలో వీరు ఆ ప్రాంతానికి సమీపంలోనే ఉన్నారు. అదృష్టవశాత్తూ వీరికి ఎలాంటి అపాయం జరగలేదు. ప్రస్తుతం ఈ బృందం మొత్తం శ్రీనగర్‌లో క్షేమంగా ఉందని, వారిని సురక్షితంగా కేరళకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సీఎంఓ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అయితే, దురదృష్టవశాత్తు ఇదే దాడిలో కేరళలోని కొచ్చి ఎడపల్లికి చెందిన పర్యాటకుడు ఎన్. రామచంద్రన్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రామచంద్రన్ మృతి పట్ల సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని, వారిని సురక్షితంగా స్వస్థలానికి చేర్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పహల్గాం సమీపంలోని బైసరన్ లోయ వద్ద సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులే లక్ష్యంగా ఈ దారుణానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 28 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకునేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి.

## బీజేపీ నేత పరువు నష్టం కేసు.. హైకోర్టు మెట్లెక్కిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి!

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణ ప్రక్రియను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు. ఈ నేపథ్యంలో, ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే తనకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.ం

## ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి హతమార్చడం దారుణం: ఒవైసీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఒవైసీ, ఈ దుశ్చర్యకు నరేంద్ర మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ఘటనను ఒక 'ఊచకోత'గా అభివర్ణించిన ఒవైసీ, ఉగ్రవాదులు మతం అడిగి అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా హతమార్చారని అన్నారు. "పహల్గామ్‌లో మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు అమాయక ప్రజలను విచక్షణారహితంగా చంపారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనకు నిఘా వైఫల్యమే కారణం" అని ఆయన స్పష్టం చేశారు. ఇది గతంలోని ఉరి, పుల్వామా సంఘటనల కన్నా ప్రమాదకరమైనదని, తీవ్ర విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని, బాధిత కుటుంబాలకు సాధ్యమైనంత త్వరగా న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. నిన్న కూడా ఒవైసీ ఈ దాడిని ఖండించారు. సైనిక దుస్తుల్లో వచ్చి అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకోవడం హేయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. కాగా, మంగళవారం నాడు అనంత్‌నాగ్ జిల్లా పరిధిలోని పహల్గామ్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. 'మినీ స్విట్జర్లాండ్'గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో పర్యటిస్తున్న పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు.

## ప్రముఖ వ్యూహకర్తతో జగన్ మంత్రాంగం - 2019 ఫార్ములా రిపీట్..!!

మొదటి పేజి తరువాయి

ఇదే సమయంలో జిల్లాల అధ్యక్షుల నియామకం పూర్తి చేస్తున్నారు. జిల్లాల పర్యటన లకు సిద్దం అవుతున్నారు. ఇక, సోషల్ ఇంజనీరింగ్ విషయంలో 2024 లో అంచనాలు తప్పిన జగన్.. ఇప్పుడు ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా తాజా నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.

కూటమి లక్ష్యంగా

మాజీ సీఎం జగన్ ఓటమి నుంచి కొత్త పాఠాలు నేర్చుకున్నారు. వై నాట్ 175 అనే నినాదంతో 2024 ఎన్నికల బరిలోకి దిగిన జగన్ దారుణమైన ఓటమి పాలయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతోంది. ఈ కాలంలో తాను ఎక్కడ దెబ్బ తిన్నదీ.. ఏ నిర్ణయాలు తనకు ఈ ఫలితానికి కారణమయ్యాయనేది జగన్ విశ్లేషించారు. దీంతో..తన నిర్ణయాలను మార్చుకుంటూ వచ్చే ఎన్నికలకు సిద్దం అవుతున్నారు. ముందుగా పార్టీ ప్రక్షాళన - బలోపేతం పైన ఫోకస్ చేసా రు. జిల్లాల అధ్యక్షుల నుంచి పీఏసీ వరకు సామాజిక - ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇదే సమయంలో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఒక ప్రముఖ వ్యూహకర్తతోనూ కొంత కాలంగా మంత్రాంగం సాగిస్తున్నట్లు సమాచారం.

2019 ఫార్ములాతో

2019 ఎన్నికల సమయంలో ప్రశాంత్ కిశోర్ జగన్ కోసం పని చేసారు. ఆ తరువాత దూరమయ్యారు. 2024 లో రిషి రాజ్ సింగ్ పని చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పుడు, బెంగళూరు కేంద్రంగా ఈ వ్యూహకర్తతో భవిష్యత్ కార్యాచరణ డిసైడ్ చేస్తున్నట్లు సమాచారం. 2024 ఎన్నికల సమయంలో జగన్ కొత్త తరహా సోషల్ ఇంజనీరింగ్ పేరుతో సరికొత్త సమీకరణాల ను అమలు చేసారు. అభ్యర్ధుల నియోజకవర్గాల మార్పు - టికెట్ల ఖరారు లో చేసిన ప్రయోగాలు బెడిసి కొట్టాయి. దీంతో, ఇప్పుడు తిరిగి తనకు దూరమైన వర్గాలకు దగ్గర అయ్యే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాల అధ్యక్షుల నియామకం.. కూటమికి మూలాలుగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రధానంగా గోదావరి, ఉమ్మడి విశాఖ జిల్లాల్లో జగన్ 2019 లో అన్ని సామాజిక వర్గాల మద్దతు కూడగట్టేలా టికెట్ల కేటాయింపు.. పార్టీలో బాధ్యతలు...వరుస సమావేశాలు..వారి అవసరాలకు అనుగుణంగా హామీలు ఇచ్చి.. అందరి మద్దతు పొందారు.

# కశ్మీర్ లో ముష్కరుల కోసం కొనసాగుతున్న భారీ వేట..



సైనిక దుస్తుల్లో వచ్చిన టెర్రరిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కాల్పుల శబ్దం విన్న భద్రతా బలగాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఉగ్రమూకల కోసం వేట మొదలు పెట్టాయి. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఈ ఘటనను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఘటనను అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే పహల్గాం చేరుకున్న భారత హెూం మంత్రి అమిత్ షా.. మృతదేహాలకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపి ఓదార్చారు. అయితే ఉగ్రమూకలు జరిపిన ఈ దాడిపై ప్రధాని మోదీ ఏం నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉత్కంఠంగా మారింది. అతి త్వరలోనే ప్రధాని మోదీ సంచలన నిర్ణయం తీసుకుంటారని భద్రతా బలగాలతోపాటు దేశ ప్రజలు భావిస్తున్నారు. గతంలో 2016లో భారత సైనిక స్థావరంపై ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 19 మంది సైనికులు మరణించారు. ఆ ఘటనకు ప్రతీకారంగా ప్రధాని మోదీ పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్ ప్రకటించారు. "ఉరి సర్జికల్ స్ట్రైక్" 2016లో పాక్ ఆక్రమిత కశ్మీర్ లో భారత సైన్యం చేసిన ఒక సైనిక చర్య. ఇది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుంది. 2016 సెప్టెంబర్ లో ఉరిలో భారత సైనిక శిబిరంపై ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఈ దాడి జరిగింది. మళ్లీ అలాంటి సర్జికల్ స్ట్రైక్ కు ప్రధాని మోదీ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అదే కానీ జరిగితే పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఉగ్రమూకలను ఏరి పారేయవచ్చని కాశ్మీర్ కు చెందిన మాజీ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ పైనా కేంద్రం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాశ్మీర్, పీఓకే ప్రాంతంలో ఉగ్రవాదుల ఏరివేతకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాశ్మీర్ పరిస్థితులను ప్రధానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ వివరించారు. మరోవైపు త్రివిధ దళాధిపతులతో రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సమావేశమయ్యారు. ఈ మేరకు ఇవాళ సాయంత్రం కేంద్ర కేబినేట్ కీలక భేటీ నిర్వహించనుంది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

ఉగ్ర ఘటనపై భారత్ వరుస సమీక్షలు.. బెంబేలెత్తిపోతున్న పాక్

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత కేంద్రప్రభుత్వం అప్రమత్తమైంది. దీంతో భారత్-పాకిస్తాన్ మధ్య ఏదో పెద్ద విషయం జరగబోతోందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. గత 4 గంటల్లో జరిగిన నాలుగు ప్రధాన చర్యల ద్వారా ఈ భయాలు మరింత బలపడ్డాయి. భారతదేశం మునుపటిలాగా సరిహద్దు ఉగ్రవాదులను నిర్మూలించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించగలదని చెబుతున్నారు. 2016 %-% 2019లో ఉగ్రవాద దాడుల తర్వాత భారతదేశం సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. రెండు సర్జికల్ దాడుల్లో 500 మందికి పైగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హతమయ్యారు.

1. హెూం మంత్రి షా ఉన్నత స్థాయి సమావేశం

ఉగ్రవాద దాడి జరిగిన వెంటనే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కశ్మీర్ లోయకు చేరుకున్నారు. అమిత్ షా స్వయంగా మొత్తం విషయాన్ని పరిశీలిస్తున్నారు. కాశ్మీర్‌లో, అమిత్ షా ,మనోజ్ సిన్హా, సీనియర్ ఆర్మీ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశం తరువాత, ఎవరినీ వదిలిపెట్టబోమని అమిత్ షా హెచ్చరించారు. ఉగ్రవాదానికి మనం తలొగ్గబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘటన స్థలాన్ని అమిత్ షా స్వయంగా పరిశీలించారు. లోయ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తదుపరి వ్యూహాన్ని సిద్ధం చేస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చెబుతున్నారు.

2. ప్రధాని మోదీ సౌదీ పర్యటన రద్దు

పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ సమయంలో సౌదీలో ఉన్నారు. అక్కడి పర్యటనను రద్దు చేసుకుని మోదీ వెంటనే భారతదేశానికి తిరిగి వచ్చారు. నివేదిక ప్రకారం, ప్రధాని పాకిస్తాన్ గగనతలం ద్వారా కాకుండా వేరే మార్గం ద్వారా ఢిల్లీకి వచ్చారు. మోదీ చర్య పాకిస్తాన్ కు ప్రత్యక్ష హెచ్చరికగా భావిస్తున్నారు. ప్రధానమంత్రి ఢిల్లీలో భద్రతపై కేబినెట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. భద్రతపై కేబినెట్ కమిటీ అత్యున్నత స్థాయి కమిటీ. ఇందులో భద్రతకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు.

3. త్రివిధ దళాలతో రక్షణ మంత్రి భేటీ

పహల్గామ్ సంఘటన తర్వాత, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ సైన్యాధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, ముగ్గురు సైన్యాధిపతులు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దీని అర్థం ప్రభుత్వం తదుపరి చర్య కోసం ఏ నిర్ణయం తీసుకున్నా, దానిని సులభంగా అనుసరించవచ్చు. చివరిసారిగా పాకిస్తాన్‌లో వైమానిక దళం సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. వైమానిక దళ కమాండర్ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి ప్రవేశించి రెండు వేర్వేరు సర్జికల్ స్ట్రైక్స్‌లో 500 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చారు.

4. పాకిస్తాన్‌లో భయానక వాతావరణం

పాకిస్తాన్‌లో భయానక వాతావరణం నెలకొంది. భారతదేశం దాడి చేస్తే, ఇక్కడి అన్ని పార్టీలు కలిసి దానిని వ్యతిరేకిస్తాయని పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి చౌదరి ఫవాద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫవాద్ కంటే ముందు, పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఈ దాడిలో పాకిస్తాన్ పాత్ర లేదని అన్నారు. ఉపగ్రహ నివేదిక ప్రకారం, పాకిస్తాన్ వైమానిక దళ విమానాలు రాత్రంతా పాకిస్తాన్ సరిహద్దు చుట్టూ చురుగ్గా ఉన్నాయి. నిఘా సమాచారాన్ని సేకరించడానికి పాకిస్తాన్ రెండు యుద్ధ విమానాలను మోహరించింది.

## ఉగ్రవాదులను వేటాడి మట్టుబెట్టాలి..

న్యూఢిల్లీ : : పహల్గామ్ ఉగ్రదాడి భారత దేశంపై దాడిగా భావించాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్ర వాదులకు కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇవ్వాలి అని కోరారు. జాతీయ భద్రతపై కేంద్రం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి అన్నారు. ఉగ్రవాదులను వేటాడి మట్టుబెట్టేలా ప్రభుత్వం తన శక్తినంతా ఉపయోగించాలి అని ఆయన చెప్పుకొచ్చారు. ఉగ్రవాద సవాలును ఏకాభిప్రాయంతో పరిష్కరించడానికి, ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరపాలి.. ఇది రాజకీయాలు చేయడానికి సమయం కాదని మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. ఇక, ఉగ్రవాదాన్ని దాని మూలాల నుంచి నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం, సహకారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని ఎదుర్కొంటుంది.. మా అగ్ర నాయకత్వం ఈ పోరాటంలో తమ ప్రాణాలను కూడా త్యాగం చేసింది అని చెప్పుకొచ్చారు. ఇక, అమర్ నాథ్ యాత్రికులకు రక్షణ కల్పించాలి, భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలి అని మల్లికార్జున ఖర్గే కోరారు.

## శ్రీనగర్ నుంచి అమాంతం పెరిగిన టిక్కెట్ ధరలు.. రామ్మోహన్ నాయుడు కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

ధరలు అమాంతం పెరిగాయి. ఢిల్లీ, ముంబై వంటి నగరాలకు టికెట్ ధరలు కొన్ని సందర్భాల్లో రూ. 20,000 దాటాయి. పలు విమానయాన సంస్థల ఆన్‌లైన్ పోర్టళ్లలో టికెట్లు అమ్ముడైపోయాయని లేదా పరిమిత సంఖ్యలో అధిక ధరలకు అందుబాటులో ఉన్నాయని కనిపించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకుంది. శ్రీనగర్ నుంచి పర్యాటకుల సురక్షిత ప్రయాణానికి నిరంతరం కృషి చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమాన ఛార్జీలు పెంచకుండా ఉండేందుకు విమానయాన కంపెనీలకు కఠిన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఛార్జీలను పర్యవేక్షిస్తూ సహేతుకమైన స్థాయిలో ఉండేలా చూస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటకుల సౌకర్యార్థం, చిక్కుకుపోయిన వారిని తరలించేందుకు అదనపు విమాన సర్వీసులను నడుపుతున్నట్లు ఆయన ధృవీకరించారు. తొలుత ఢిల్లీ, ముంబైలకు చెరో రెండు చొప్పున మొత్తం నాలుగు అదనపు విమానాలను మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. బుధవారం నాడు ఢిల్లీకి మరో మూడు అదనపు విమానాలను నడిపారు. వాటిలో ఇండిగో 6%జు% 3203 (సాయంత్రం 5 గంటలకు బయలుదేరి 6 గంటలకు చేరుకుంటుంది), ఇండిగో 6%జు% 3103 (సాయంత్రం 6 గంటలకు బయలుదేరి 7:30 గంటలకు చేరుకుంటుంది), రాత్రి 10:30 గంటలకు స్పైస్‌జెట్ విమానం బయలుదేరుతుంది. శ్రీనగర్ నుంచి పనిచేస్తున్న అన్ని విమానయాన సంస్థలు టికెట్ల రద్దు, ప్రయాణ తేదీ మార్పులపై విధించే రుసుములను రద్దు చేశాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇది మానవత్వం, సంఘీభావం చూపించాల్సిన సమయమని కేంద్ర మంత్రి అన్నారు. ప్రతి పౌరుడికి అండగా ఉంటామని, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ప్రయాణికుల రద్దీ పెరిగిన నేపథ్యంలో శ్రీనగర్ విమానాశ్రయంలో సౌకర్యాలను విస్తరించారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య విమానాశ్రయం నుంచి 20 విమానాలు బయలుదేరాయని, మొత్తం 3,337 మంది ప్రయాణికులు వెళ్లారని మంత్రి తెలిపారు. ప్రయాణికుల కోసం ఆహారం, నీరు పంపిణీ చేస్తున్నామని, టెర్మినల్ వెలుపల వేచి ఉండే వారి కోసం అదనంగా ఒక టెంట్‌ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కూడా బుధవారం ఒక అడ్వైజరీని జారీ చేసింది. శ్రీనగర్ నుంచి విమాన సర్వీసుల సంఖ్యను పెంచాలని, బుకింగ్ మార్పులపై రుసుంలను రద్దు చేయాలని ఎయిర్ ఇండియా, ఇండిగో సహా అన్ని వాణిజ్య విమానయాన సంస్థలను కోరింది. పర్యాటకుల నుంచి ఊహించని డిమాండ్ కారణంగా శ్రీనగర్ నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు నిరంతరాయ కనెక్టివిటీ అవసరమని డీజీసీఏ నొక్కి చెప్పింది.

## ప్రశాంతంగా ముగిసిన జీహెచ్‌ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు

మొదటి పేజి తరువాయి

ఈ ఎన్నికల్లో మొత్తం 88 ఓట్లు నమోదు అయ్యాయి. అందులో 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ప్రారంభమైన పోలింగ్ సజావుగా కొనసాగి సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఈ ఎన్నికల పోలింగ్‌లో బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎంకు చెందిన కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే, బీహెచ్‌ఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు మాత్రం పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. ఇది రాజకీయంగా ఒక కీలక పరిణామంగా అభివర్ణించబడుతోంది. ఈ లోకల్ బాడీ ఎన్నికల ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ఈనెల 25న ఉదయం 8 గంటలకు జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రారంభమవుతుంది. అధికార యంత్రాంగం ఇప్పటికే లెక్కింపుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసింది. ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో కౌంటింగ్ జరగనుంది. ప్రతిపక్ష పార్టీలు పాల్గొనడం, ఓటింగ్ శాతం 78.57కి చేరడం, ప్రశాంతంగా ఎన్నిక ముగియడం వంటి అంశాలు ఈ ఎన్నికలలో ప్రజాస్వామ్య విజయాన్ని సూచిస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఫలితాల కోసం ఇప్పుడు రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

## ఉగ్రదాడిలో ఆంధ్రావాసుల దుర్మరణం.. సీఎం చంద్రబాబు సంతాపం

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆయన చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ నష్టాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఉగ్రవాద చర్యలు సమాజంపై ఒక మాయని మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, పహల్గాం ఉగ్రదాడిలో విశాఖపట్నం కు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి దుర్మరణం పాలయ్యారు. ఉగ్రవాదులకు చంద్రమౌళి ఎదురుపడగా.. పారిపోతున్న క్రమంలో వెటాడి.. వెంటాడి మరి ఉగ్రవాదులు అతడిని కాల్చి చంపారు. చంపొద్దని వేడుకున్నా.. 'ఏదైనా ఉంటే వెళ్లి మీ ప్రధాని మోడీకి చెప్పుకోండి' అంటూ చంద్రమౌళిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అయితే, కాల్పులు జరిగిన సుమారు 3 గంటల అనంతరం చంద్రమౌళి మృతదేహాన్ని సహచర టూరిస్టులు గుర్తించారు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు హుటాహుటిన పహల్గాంకు బయలుదేరారు. ఇక దాడిలో నెల్లూరు జిల్లా కావలికి చెందని మధుసూదన్ ప్రాణాలు కోల్పోయారు. అయితే, మధుసూదన్ కుటుంబం ఇటీవలే బెంగళూరు లో స్థిరపడింది. ఈ క్రమంలోనే ఆయన ఫ్యామిలీతో కలిసి కశ్మీర్ పర్యటనకు వెళ్లగా మధుసూదన్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం సహకరించింది: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

పోరాట సభ కాదని, కేవలం పార్టీ వార్షికోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకుంటున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అస్థిత్వాన్ని కేసీఆర్ హిమాలయాల స్థాయికి తీసుకెళ్లారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారు గులాబీ జెండా వైపే చూస్తున్నారని, బీఆర్ఎస్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని కేటీఆర్ అన్నారు. వరంగల్ గడ్డపై బీఆర్ఎస్ గతంలో అనేక విజయవంతమైన సభలు నిర్వహించిందని, ఇప్పుడు పార్టీ వార్షికోత్సవ సభకు కూడా ఇదే వేదిక కావడం సంతోషంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. సభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని అంచనా వేస్తున్నామని, సుమారు 40 వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. వేసవి దృష్ట్యా 10 లక్షల మంచి నీటి బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని, వైద్య సేవలకు గాను 100 వైద్య బృందాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ సరఫరాపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని అన్నారు. ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేనందున, సభా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్తగా 200 జనరేటర్లను ఏర్పాటు చేసుకుంటున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ అతిపెద్ద బహిరంగ సభగా నిలిచిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎడ్లబండ్లపై కూడా సభకు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఈ సభ వేదికగా కేసీఆర్... కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును, బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తారని చెప్పారు. ఏప్రిల్ 27న రాష్ట్రంలోని 12,796 గ్రామ పంచాయతీలలో పార్టీ జెండా ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

పహల్గాం మృతులకు నివాళి :- అంతకుముందు, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## వారిని కాలగర్భంలో కలిపేస్తాం.. సీఎం చంద్రబాబు హెచ్చరిక

మొదటి పేజి తరువాయి



మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని, 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

దిల్లీలో ఉండగా తెలిసింది.. గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం

"నేను దిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది. వెంటనే ఎస్పీతో మాట్లాడాను. ఈ హత్య జరిగిన విధానం చూస్తే.. కరడుగట్టిన నేరస్థులు సైతం చేయని రీతిలో ఉంది. భౌతికకాయంపై 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. ఇది చూసిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది. వీరయ్య చౌదరి మంచి నాయకుడు. సమర్థమంతమైన వ్యక్తి. యువగళం సందర్భంలో 100 రోజుల పాటు లోకేశ్‌తో తిరిగారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో అండగా నిలబడ్డారు. పార్టీకి ఒక సమర్థమైన వ్యక్తిగా పనిచేశారు. ఈ మండలంలో 10వేల ఓట్లు మెజార్టీ సాధించే పరిస్థితులో ఉన్నాడంటే ఎంత మంచి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మంచి నేతను కోల్పోవడం బాధాకరం.

వీరయ్య చౌదరి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

సమాచారం తెలిస్తే.. సమాచారం ఇవ్వండి

విభేదాలు వచ్చినప్పుడు హత్యలు చేయడం రాక్షస మనస్తత్వం. రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. ఈ ఘటనకు సంబంధించి నిందితుల గురించి తెలిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 9121104784కు చెప్పాలని కార్యకర్తలు, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని నూటికి నూరు శాతం పట్టుకొని శిక్షిస్తాం. హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులు, హత్యలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిస్తున్నా.. ఇలాంటి తప్పుడు పనులు చేసిన మీరు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని గుర్తుంచుకోండి.

నిందితుల్ని పట్టుకొని శిక్షించే దాకా వదలం

వీరయ్య చౌదరి భార్య, కుమారుడితో మాట్లాడుతుంటే.. అసలు వాళ్లకు ఏమీ తెలియదు. ఆయన మిత్రులు, బంధువులతో, డ్రైవర్‌తో మాట్లాడాను. ఈ ఘటన జరిగినప్పుడు ఆఫీస్‌లో ఆయనతో పాటు ఉన్న వ్యక్తినీ మెడపై కత్తి పెట్టి బెదిరించారు. ఎవరూ గుర్తు పట్టకుండా నిందితులు ముసుగు వేసుకొని ఈ కిరాతకానికి ఒడిగట్టారు. ఏది ఏమైనా నిందితుల్ని పట్టుకొని శిక్షించి.. వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. ఈ ఘటనకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా ఇవ్వండి. ఎవరినీ వదిలిపెట్టం. దొరికే వరకూ గాలిస్తాం. నిందితుల్ని పట్టుకొనే వరకు దర్యాప్తు కొనసాగుతుంది.

పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు..

వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం. ఆదుకుంటాం. మా కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా. మీకు అండగా ఉంటాను. ఇలాంటి దుర్మార్గులు, నేర రాజకీయాలు చేసేవారిని తుదముట్టించేంత వరకు ఈ పోరాటం ఆగదు. రాష్ట్రంలో గత ఐదేళ్లు చూశాం. నేర చరిత్రకు మళ్లీ ఒకసారి శ్రీకారం చుట్టే పరిస్థితి కనిపించింది. హత్యలు చేయడం నీచమైన, దుర్మార్గమైన చర్య. ఈ హత్యోదంతాన్ని ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు. నిందితుల్ని పట్టుకుంటాం. శిక్షిస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని

### ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన

### శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుభాకాంక్షలు

రామగుండం నియోజకవర్గ ( జనం రిపోర్టర్ ) : శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు ఈరోజు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన మన రామగుండం విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా, శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, ప్రిన్సిపల్, కరీంనగర్ ప్రిన్సిపల్ తదితర ముఖ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే గారు, “రామగుండం నియోజకవర్గంలో ఉన్న కళాశాలలు అత్యంత అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ప్రతిభను చాటుతున్నారు. హైదరాబాదులో ఉన్న నారాయణ, చైతన్య వంటి ప్రైవేట్ కళాశాలలతో పోలిస్తే అధిక ఫీజులు లేకుండా, మన ప్రాంత విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని గర్వంగా ఉంది,” అని పేర్కొన్నారు. స్టేట్ ఎంపీసీ2 విభాగంలో 994 మార్కులు సాధించిన విద్యార్థిని మరియు ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాక, ఎంపీసీ, బైపీసీ, సీఈసీ తదితర అన్ని బ్రాంచ్‌లలో విజయం సాధించిన విద్యార్థులకు, స్టాఫ్, లెక్చరర్లకు అభినందనలు తెలిపారు.

## : శుభం రెసిడెన్సి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....

రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 23. రామగుండం శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం గోదావరిఖని పట్టణంలోని దుర్గా నగర్ ప్రాంతంలో నిర్మితమైన నాగిరెడ్డి గారి “శుభం రెసిడెన్సి” హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతులమీదుగా ఫీత్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “శుభం రెసిడెన్సి వంటి ఆధునిక సదుపాయాలతో కూడిన హోటల్ గోదావరిఖనిలో ప్రారంభం కావడం సంతోషకరం. ఇది స్థానికులకు, నగరానికి వచ్చే అతిథులకు ఉత్తమ వసతి సౌకర్యాలను కల్పిస్తుంది, అని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాపార అభివృద్ధి ప్రాజెక్టులు నగరాభివృద్ధికి దోహదపడతాయని, యువతకి ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. పర్యాటక అభివృద్ధికి ఇది ఒక మంచి అడుగు అవుతుందన్నారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోటల్ యాజమాన్యం, వ్యాపార వర్గ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు అతిథులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిని

### తీవ్రంగా ఖండిస్తున్నము,: పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి..



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 23 (జనం రిపోర్టర్ )జమ్మూ కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లా పెహల్గామ్ లో నిన్న జరిగిన ఉగ్ర దాడిని కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం జమ్మూ కాశ్మీర్ అందమైన పర్యాటక ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చాలా దురదృష్టకరం ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి దాడిలో మరణించిన కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నాము గాయపడిన కుటుంబాలకు మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాలకు ధైర్యాన్ని చేకూర్చాలి అదేవిధంగా ఉగ్రదాడి బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకొని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉన్నది దాడికి బాధ్యులైన వారిని వెంటనే పట్టుకొని ఉరిశిక్ష అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం ఇలాంటి సమయంలో దేశప్రజలు అందరు ఒక్కటై బాధితకుటుంబలకు అండగా నిలబడాలని కోరుతున్నాము.

## చేవెళ్ళ పట్టణ కేంద్రంలో నూతనంగా కొనుగోలు చేసిన రోడ్డు శుభ్రపరిచే యంత్రం మరియు డోజర్ ను ప్రారంభించిన స్థానికశాసనసభ్యులు కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల ఏప్రిల్ 23 (జనం రిపోర్టర్) చేవెళ్ల మండల కేంద్రంలోని రోడ్డు సుప్రపరిచే డోజర్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ళ మున్సిపాలిటీకి అత్యధిక నిధులు మంజూరు చేయించి రాష్ట్రంలో మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచడమే లక్ష్యం అని అన్నారు,కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీ అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు,ఎమ్మెల్యే గారు చేవెళ్ళ మున్సిపాలిటీకి పరిధిలోని. చేవెళ్ల ,మల్కాపుర్,ఊరెళ్ళ,రామన్నగూడ, దామరగిద్ద,ఇబ్రహీం పల్లి, పల్గుట్ట ,కందవాడ,పామెన,



మొండి వాగు, మల్లారెడ్డి గూడా, దేవిని ఎర్రవల్లి గ్రామాలలోపెండిగ్ పనులు, అభివృద్ధి జరగాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి, లేకుండా చూడాలన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విన్జమ్ రామకృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం – సూరారెడ్డి పాలెం గ్రామ వాసి, హోప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు అయిన శ్రీ విన్జమ్ రామకృష్ణ గారు పుట్టినరోజు సందర్భంగా, ఫౌండేషన్ తరఫున వారు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా ఒక స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమం నిర్వహించబడింది. శ్రీ రామకృష్ణ గారి పేరు మీద, హోప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ దక్షక్ ఫౌండేషన్ సంయుక్తంగా పొదిలి పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి వచ్చిన దినదిన ప్రజలకు ఉచితంగా భోజనం అందించడం ద్వారా మానవతా విలువలను ప్రతిబింబించే ప్రయత్నం చేశారు. ఈ ఉదాత్తమైన సేవా కార్యక్రమం ద్వారా శ్రీ రామకృష్ణ గారి సామాజిక బాధ్యతపై ఉన్న నిబద్ధత మరియు మానవ సేవ పట్ల వారి ఆసక్తి మరోసారి ప్రత్యక్షమైంది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సహానుభూతి, మానవత్వాన్ని పెంపొందించడమే కాకుండా, యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయి. హోప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ దక్షక్ ఫౌండేషన్ తరఫున శ్రీ విన్జమ్ రామకృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఇలానే నిరంతరం సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షిస్తున్నాము.

## వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న మరికల్ లో జరుగు ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు. బుధవారం అమరచింత మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు. ఉపాధ్యక్షులు ఎస్ అజయ్. చెరుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ గోపి సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఆర్ ఎన్ రమేష్. లు మాట్లాడు తు. ఈనెల 26.27తేదీలలో నారాయణ పేట జిల్లా లోని మరికల్ లో సంఘం రాష్ట్ర కమిటీ సమావేశలలో భాగంగా మొదటి రోజు 26,న ప్రదర్శన. బహిరంగ సభ ఉంటుందని. దీనికి ముఖ్య వక్త లుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని విరభద్రం. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అఖిల భారత వ్యవసాయకార్మిక సంఘం అలిండియా కార్యదర్శి బి .వెంకట్ రైతుసంఘ%శీ% రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్ సి ఐ టి యు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ హాజరవుతున్నారని తెలిపారు. తెలిపారు.తెలంగాణ రాష్ట్రలో సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద మున్సిపాలిటిల్లోను భూములు లేని పేదలందరికీ ఏడాదికి 12 వెల నగదు అందించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలో భాగంగా ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తానన్న హామీని అమలు చేయాలని కోరారు. కళ్యాణ లక్ష్మి పథకం కు ఒక్క లక్ష.నగదు తో పాటు తులం బంగారం హామీని అమలుపరచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని ఆలోచనను విరమింప చేసుకొని పథకానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కావున మరికల్ లో జరుగు బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కె. సుజ్ఞానం. రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు తాటిగిరి అంజయ్య గారి 2వ వర్ధంతి సందర్భంగా అద్భుత సేవా కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం యర్రగుడిపాడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ తాటిగిరి అంజయ్య గారి 2వ వర్ధంతిని పురస్కరించుకొని, ఈరోజు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్మరణార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పుణ్య కార్యక్రమాన్ని వారి ధర్మపత్ని శ్రీమతి రమణమ్మ గారు, కుమారులు తాటిగిరి హరిబాబు గారు, తాటిగిరి కోటేశ్వరరావు గారు, కుమార్తె అరుణ గారు, కోడలు అనూష గారు (%ఔ/శీ% హరిబాబు గారు), మనవరాళ్లు చిన్నారి రితిక, చిన్నారి అక్షర గారి ఆధ్వర్యంలో జరిపారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రత్యేకత ఏమిటంటే, అన్నదానాన్ని స్థానికంగా కాకుండా, పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న నిరుపేదలు, అనాధలు మరియు యాచకులకు అమ్మ దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా సహాయం పొందిన వారి ముఖాల్లో కనిపించిన సంతోషం, తృప్తి చూస్తే %-% సేవకు విలువ ఎంతెంత అనేది అర్థమవుతుంది. అంజయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి శక్తి, ధైర్యం మరియు ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం. ఇలాంటి పుణ్య కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆశిద్దాం.

## కూటమి ప్రభుత్వంలో దళితులపై పెచ్చు మీరిన దాడులు

### దళితులను గ్రామ బహిష్కరణ చేసిన స్పందించని కూటమి ప్రభుత్వం

మడకశిర ( జనం రిపోర్టర్ ) : అన్నమయ్య జిల్లా రాజంపేట లో మాదిగపల్లెకి గ్రామానికి చెందిన దళితులను వివక్షకు గురి చేసిన సంఘటన కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటుఈ ఆధునిక యుగంలో దళితవాడలు ఇంకా వెలివేతలకు గురి అవుతున్నాయి అంటే మనం ఏ సమాజంలోఉన్నాంఅనేదిసిగ్గుతోతలదించుకోవాల్సిన విషయం గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా ఎవరు మాత్రం ఎస్సీ కులం లో పుట్టాలని కోరుకుంటారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి అంతేకాకుండామూడు రోజుల క్రితం స్వయానా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న (ఇలాకా )పిఠాపురం నియోజకవర్గంలో కూడా దళితులను సాంఘిక బహిష్కరణ గురిచేసి దళితులకు ఎటువంటి నిత్యావసరాలు ఇవ్వొద్దని వారందరినీ వెలివేసిన పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వంది దళితవాడల మీదదాడులుజరుగుతున్నాయి,వెలివేతలు జరుగుతున్నాయి, దళిత మహిళల మానప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి అయినా ఈ ప్రభుత్వానికి ఏమ పట్టట్లేదు ఈ ప్రభుత్వానికి దళితులంటే చిన్నచూపు ని ఇటీవల జరిగిన ఘటనలే ఉదాహరణంగా చెప్పవచ్చు ఇప్పటికైనా దళితులపై చంద్రబాబుకు ప్రేమ ఉంటే దాడులు బహిష్కరణలు అరికట్టి అన్ని వర్గాల ప్రజల సమానంగా దళితులు ను కూడా అభివృద్ధి చేయాలి లేకపోతే ఈ ప్రభుత్వం దళిత ద్రోహిగా ప్రభుత్వంగా నిలిచిపోతుంది అని వైఎస్ఆర్ పార్టీజిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులునరసింహమూర్తి పేర్కొన్నారు

## ఆత్మకూరు సాయిబాబా ఆలయంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రాన్ని సాయిబాబా దేవాలయంలో బుధవారం పట్టణ కాంగ్రెస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆత్మకూరు సాయిబాబా గుడిలో దంపతుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు ఎండి రహమతుల్లా. రాయచూర్ పరమేష్. తులసి యాదవ్. నల్లగొండ శ్రీనివాసులు. దామోదర్ నాగేష్. మహేష్. మనీ వర్ధన్ రెడ్డి. సాయి రాఘవ రఘు గౌడు తదితరులు పాల్గొన్నారు.

# “భూ భారతి”తో పెండింగ్ భూ సమస్యలకు మోక్షం

## 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

## అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై బుధవారం చొప్పదండిలోని జి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి మాట్లాడుతూ....రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆధారాలతో దరఖాస్తు చేస్తే పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరిస్తామని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ధరణిలో



భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి నియమ నిబంధనలు లేకపోవడంతో రైతులు, అధికారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. రైతులు తమ భూమిని తాము అవసరానికి అమ్ముకునే పరిస్థితి కూడా ఉండేది కాదని అన్నారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలూ లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఇలఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ... భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వ్యవసాయ అదనపు సహాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పద్మాకర్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికుల పిల్లలు పాఠశాలలో చేరేలా ప్రోత్సహించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : వలస కార్మికుల పిల్లలను చదువుకు దగ్గర చేసి వచ్చే విద్యా సంవత్సరం వారి వారి ప్రాంతాల్లో పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. కార్మికుల పిల్లలతో హిందీ, ఒడియా భాషల్లో ముచ్చటించారు. పిల్లలకి ఇస్తున్న ఆహారం, బోధన విధానాన్ని గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....వలస కార్మికుల పిల్లలు కార్మికులుగా మారకూడదని ఉద్దేశంతోనే జిల్లాలో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశామని అన్నారు. వారిని చదువుకు దగ్గర చేయడం ద్వారా వారి ప్రాంతాల్లో పాఠశాలలకు వెళ్లే అవకాశం ఉందని అన్నారు. వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నామని తెలిపారు. పిల్లలందరికీ ఇదివరకే వైద్య పరీక్షలు చేయించామని, అనుబంధ ఆహారం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నవీన్ కుమార్, మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జి వీరేశం, శ్రీలత పాల్గొన్నారు.

## దాది గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి





గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ఈరోజు ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యులు బి.రామాంజనీయులు క్యాంప్ కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులు పంపిణీ 47 వ డివిజన్ గోరంట్ల లబ్ది దారులు కుశాసనసభ్యులు రామాంజనేయులు గారి ద్వారా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ రజాక్, గుంటూరు పార్లమెంటు కార్యదర్శి ఘంటసాల సోమశేఖర్,47వ డివిజన్ అధ్యక్షుడు దాది గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్త వహించాలి: సిఐ ఇంద్ర సేనా రెడ్డి




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఎప్రిల్ 23.పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని 1టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తల్లితండ్రులకు సూచించారు. నేటి నుండి వేసవి సెలవుల దృష్ట్యా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశం లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, తల్లిదండ్రులకు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి పలు సూచనలు చేశారు. పిల్లలను బావులు, చెరువుల్లో ఈత కొట్టేందుకు మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లి ఈత నేర్పించాలి. మైనర్ పిల్లలకు మోటార్‌సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదంలో పడే అవకాశం ఉంది.



తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. స్నేహితుల వలన చేడు అలవాట్ల కు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాలు నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం పై సందేహాల నివృత్తికి కృషి.....

## ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు....

## పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం....

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:ఏప్రిల్ 23. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్దనిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ



భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని, భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ పోషకాహారం తీసుకోవాలి

# అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : ప్రతి మహిళ తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.చొప్పదండి మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం ముగింపు ఉత్సవాలకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం పట్ల మహిళలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి మహిళ పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలతో వండిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలందరికీ ఉచిత వైద్య పరీక్షలు చేయిస్తున్నామని, మహిళలందరూ ఆరు నెలలకు ఒకసారి ఉచిత పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారాయని, రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన టీచర్లు అంగన్వాడిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పిల్లలకు పోషకాహారంతో పాటు కార్పొరేట్ కు ధీటుగా విద్యను నేర్పుతున్న అంగన్వాడీల్లో ఆరు సంవత్సరాల లో పిల్లలందరినీ చేర్పించాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు చెల్లించే డబ్బును పొదుపు చేసి భవిష్యత్తులో పిల్లల ఉన్నత చదువులకు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేశారు. పోషకాహార మేళాను పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సిడిపిఓ నర్సింగారాణి, ప్రత్యేక అధికారి తిరుపతిరావు, డిసిపిఓ పర్వీన్, తహసిల్దార్ నవీన్ కుమార్, మెడికల్ ఆఫీసర్ శ్రీ కీర్తన, సూపర్వైజర్ శశి కుమారి పాల్గొన్నారు.

## కోనుగోలు కేంద్రలలో రైతులు దాన్యం విక్రయించుకోవలి

## యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 జనం రిపోర్టర్ : కోనుగోలు కేంద్రలలో రైతులు దాన్యం విక్రయించుకోవలని జగిత్యాల జిల్లా ఇబ్రహిపట్నం మండలం యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. బుధవారం మండలోని వేములకుర్తి గ్రామంలో సహకారసంఘం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రంను ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు ,స్దానిక నాయకుల తొ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని,ప్రభుత్వం అందిస్తున్న రూ. 2320 క్వింటాలు గిట్టుబాటు ధర పోందలని ఆయన సుచించారు. ఈకార్యక్రమంలో సహకారసంఘం వైస్ చైర్మన్ అరె గంగారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్, విండో డైరెక్టర్ లు గుమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్, నాయకులు పెంట లింబద్రి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి, నాంపల్లి వెంకటాద్రి, గుజ్జె గంగాధర్, అన్నారపు రాజరెడ్డి, పట్నం నర్సయ్య, రాధరపు దేవదాస్, బుర్రి ముత్యం, దేశెట్టి రవి, తరి రామానుజం, పుప్పాల రాజేష్, విండో సీఈవో నేమురీ మహేందర్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా బడేమియా హజరత్ ఉరుసు ఉత్సవాలు..

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు, ఏప్రిల్ 23 ( జనం రిపోర్టర్ ) : : పెండ్యాల గ్రామము నందు బుధవారం నాడు గ్రామ సర్పంచ్, మైనారిటీ నేతలు మరియు కూటమి నేతలతో కలిసి బడేమియా హాజరత్ ఉరుసు ఉత్సవాలలో భక్తులకు, స్థానికులకు మజ్జిగా మరియు రహదారి వెంబడి తినుబండారాల కిట్లను ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణి చేసారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్దలతో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు బడేమియా హాజరత్ ను కొలుస్తారని అదేవిధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో వేలాదిగా ప్రభాలు పెట్టుకొని స్థానికంగా మునేటి మార్గాన పెండ్యాల గ్రామము నుంచి తుర్లపాడు గ్రామమునకు తరలి వెళ్లి అక్కడ రాత్రి బస చేసి బందు మిత్రులతో వంటకాలు చేసుకొని అక్కడే అందరూ భోజనం చేస్తారని ఆ బడేమియా హజరత్ అశీసులతో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని సుఖసంతోషాలతో అందరూ బాగుండాలని ఆ బాబా ని వేడుకొన్నట్లు తంగిరాల సౌమ్య తెలియజేసారు.



## కుల మతాలకు అతీతంగా బడే హజరత్

## ఉరుసు ఉత్సవాలు : డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.



,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 23 : ( జనం రిపోర్టర్ ) : కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామం నుండి ముస్లిం సోదరులు, చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న బడే హజరత్ బాబా ఉరుసు ఉత్సవాలకు తరలివెళ్లే కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు. బడే హజరత్ బాబా ఉర్సు ఉత్సవాలు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం అని ఆయన అన్నారు. ఈ వేడుకలో భాగంగా



పెండ్యాల మునేటి తీరం నుండి ఎడ్లబండ్ల లో ప్రయాణం చేసి ముస్లిం సోదరులను కలిసి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎంపీపీ మలక్ బషీర్ ఏర్పాటు చేసిన, మజ్జిగ, మంచినీరు బాటిల్లు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎంపీపీ మలక్ బషీర్, ఎంపీటీసీ బడే హజరత్, గ్రామ పెద్దలు చాన్ బహుదూర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డి సత్యనారాయణ, మర్తా శీను, మంగళపూడి కోటి,ఉయ్యూరు వెంకట రెడ్డి , అదియ్య. ముస్లిం పెద్దలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థిని కి మొదటి ర్యాంకు

## రూపాదేవి ఫౌండేషన్ ద్వారా 25 వేల రూపాయల చెక్కు అందజేత



రామడుగు, ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర స్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థిని శ్రీజను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.రామడుగు మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ సీఈసీ విభాగంలో మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన మోతె గ్రామానికి చెందిన భోగ వసంత వీరేశం దంపతుల కూతురు భోగ శ్రీజ రాష్ట్ర స్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించిన నేపథ్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభినందించి రూపాదేవి ఫౌండేషన్ ద్వారా 25 వేల రూపాయల చెక్కు ఆర్థిక సహాయం అందించారు.భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకుని కన్న తల్లిదండ్రులతో పాటు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు.కార్యక్రమంలో రామడుగు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మనోజ్,ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి,కాంగ్రెస్ నాయకులుబండారి భువన్,తదగౌండ,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేట్ తో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పట్ల

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు వినతి పత్రం అందించిన దబ్బెట భానుచందర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 23. ఫెర్టిలైజర్ సిటీ: గౌతమి నగర్ ఆర్ఎస్ఎల్ మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ గేటు.. అటు,ఇటు వైపుగా వెళుతున్న వాహనదారులకు ఆటంకంగా మారింది, ఈ రైల్వే ట్రాక్ పై ఆర్ఎఫ్సిఎల్ యూరియా రవాణా చేసే రైళ్లు, సింగరేణి బొగ్గును ఎన్టిపిసితో పాటు వివిధ ప్రాంతాలకు తరలించే రైళ్లు వెళ్లడం వల్ల ఇక్కడి రైల్వే గేటు ఇబ్బందులకు గురిచేస్తుంది చైతన్యపురి కాలనీ, ఎల్కలపల్లిగేటు, లక్ష్మీపురం, 8ఇంక్లైన్ కాలనీ, సెంటినరికాలనీ, కమాన్పూర్ తో పాటు ఎల్కలపల్లి, గుంటూరుపల్లి, రొంపి కుంట, సబ్బితం వరకు ఉన్న గ్రామాల ప్రజలు, అలాగే సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు నిత్యం వందలాది మంది సింగరేణి డ్యూటీలకు వెళ్లవారే ఉన్నారు. రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో ఆసుపత్రికి వెళ్దాం అన్నా, నిత్యం గేటు పడడం వల్ల అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితిని ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ఆర్ఎఫ్ సిఎల్, ఎన్టిపిసి, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో మాట్లాడి ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, అప్పటివరకు ఈ రైల్వే లైన్లో ఇప్పటికే ఉన్నటువంటి వర్షం నీరు వెళ్లేందుకు నిర్మించిన డ్రైనేజ్ బ్రిడ్జిలలో ఒక దానిని అండర్ గ్రౌండ్ దారికి ఉపయోగించేలా చేసి, ఈ దారిలో ప్రయాణిస్తున్న దాదాపు 20 గ్రామాల ప్రజలతో పాటు సింగరేణి, ఆర్ఎఫ్ సిఎల్, ఎన్టిపిసి కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న ఈ రైల్వే గేట్ ప్రధాన సమస్యకు పరిష్కార మార్గం చూపించాలని, దబ్బెట భానుచందర్ వినతి పత్రంలో కోరడం జరిగింది, ఇందుకు ఎంపీ వంశీ కృష్ణ సానుకూలంగా స్పందించడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలో 75.7 శాతం ఉత్తీర్ణత.




ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచినట్లు హెచ్ ఎం ఎన్ లక్ష్మీ తులసి తెలిపారు. తమ పాఠశాల నుండి 214 మంది విద్యార్థులు హాజరు కాగా 198 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ప్రథమ స్థానంలో కోణాల పృథ్వీ నాయుడు 600/577, ద్వితీయ స్థానంలో శిడగం బరతేంద్ర మహేష్ 600/570, మూడవ స్థానంలో గుండారపు రోహిత్ కుమార్ 600/570, మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. వీరిని ఎస్ఎంసి చైర్మన్ కె సత్యనారాయణ, ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు, ఎం చిన్ని బాబు, మువ్వల లోవప్రసాద్,ఏ సూరన్న దొర, డి ఏ రాజశేఖర్, జి నాగేశ్వరరావు, బి గంగరాజు రెడ్డి అభినందించిన వారిలోఉన్నారు.

# ఉగ్రవాద దాడి హేయమైన చర్య



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : జమ్ముకాశ్మీర్ పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్య అని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. ఉగ్ర దాడికి నిరసనగా జనసేన పార్టీ అధిష్టాన పిలుపుమేరకు మూడు రోజులు పాటు సంతాప దినాలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ పర్యటనకు వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపటం అవమానియా చర్య అన్నారు. దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలంతా ఒక్కటై ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. ఉగ్రదాడిలో మరణించిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే 100 నెంబర్ కు సమాచారమివ్వండి రామడుగు ఎస్సై రాజు



రామడుగు, ( జనం రిపోర్టర్ ) : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వేసవిలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్సై రాజు తెలిపారు. బుధవారం ఎస్సై ఒక ప్రకటన లో పేర్కొంటూ ఎండాకాలం ఆరుబయట నిద్రపోయేవారు ఇంట్లో ఎవరూ చొరబడకుండా జాగ్రత్తపడాలన్నారు.ముఖ్యంగా ఆరుబయట నిద్రపోయే మహిళలు మెళ్ళో ఆభరణాలు పడుకోవడం సరికాదని అలాగే వేకువజామున వాకిళ్లు ఊడ్చే మహిళల మెడళ్ళోంచి చైన్ స్నాచర్లు ఆభరణాలు ఎత్తుకెళ్లే ప్రమాదం ఉందన్నారు.విలువైన వస్తువులు కలిగినవారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమన్నారు.యువత దొంగలు,అసాంఘిక శక్తులపట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం అందించాలన్నారు.అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే 100 నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

# పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి పనులపై సమీక్ష



భారీ నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో సమావేశం నిర్వహించారు

ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి పనులపై శంఖవరం మండలం, అన్నవరం గ్రామంలో నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం



నిర్వహించిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాలకు చెందిన టిడిపి నాయకులు మంత్రి ని కలిసి ప్రత్తిపాడు మండలంలో గల సుబ్బారెడ్డి సాగర్ కుడి, ఎడమ స్లూయిజ్ మరియు పాపయ్య డ్యాం ల పాడై పోయిన గేట్ లకు మరమ్మత్తు పనులకు అవసరమయ్యే నిధులను విడుదల చేయవలసిందిగా కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది.

# పది పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలు ఫస్ట్, సెకండ్ ర్యాంకులు.





పొన్నూరు ఏప్రిల్ 23.జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ఫస్ట్ ,సెకండ్ ర్యాంకులు సాధించారు. నండూరు గ్రామంలోని జెడ్పీ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఏ. అఖిల 584/600 ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఫస్ట్ ర్యాంకు సాధించింది. పొన్నూరు మున్సిపల్ పరిధిలోని నేతాజీ నగర్ ఎం పి ఎల్ జెడ్పీ పాఠశాల విద్యార్థి అక్షహంత్ మండలం సెకండ్ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా విద్యాశాఖ వనరుల కేంద్రంలో విద్యార్థులను పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# 2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గం, మండల కేంద్రమైన నిజాంపట్నం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ లక్షలు లక్షలు తగలేసి చదువుకునే విద్యార్థులకు ,తల్లిదండ్రులకు, చదువు చెప్పే కార్పొరేటర్ స్థాయి స్కూలునే తలదన్నేలా నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 88 మంది పరీక్ష రాయిగా వారిలో 76 మంది పాసయ్యారు. 86% పాస్ పర్సంటేజీ సాధించడం గర్వకారణం కార్పొరేటర్ స్థాయి స్కూలు కూడా ఈ స్థాయిలో ఫలితాలు వచ్చి ఉండవు. ఇంత ఉన్నతమైన విద్య నేర్పించిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ప్రతిభావంతులైన విద్యార్థుల పేర్లు మరియు విద్యార్థుల చిత్రాలను పైన ఉన్న ఫోటోలో చూడవచ్చు.ఈ సందర్భంగా బుధవారం ఎంఈఓ1 శోభా చంద్,ఎంఈఓ 2 శేషు గోపాల, ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ, విద్యార్థులను అభినందించారు.

# జీవీఎంసీ 95వ వార్డు గొల్లవిల్లివానిపాలెం నందు శ్రీశ్రీశ్రీ బంగారమ్మ అమ్మవారి నూతన దేవాలయం





( జనం రిపోర్టర్ ) : ,విగ్రహం పునః ప్రతిష్ఠ మహోత్సవం పురస్కరించుకొని గ్రామ ప్రజలు,పెద్దలు ఆహ్వానం మేరకు,ముఖ్య అతిథులుగా బిజెపినేత,స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మరియు టిడిపి పెందుర్తి యువ నాయకులు గండి వంశీ దీప్ లు పాల్గొని అమ్మవారికి విశేష కుంకుమ,హోమం పూజలు చేసి,అమ్మవారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు మరియు నాయకులు అయిత ఎర్నిబాబు,చీర అప్పలరాజు,రోమాల శ్రీను,రోమాల నూకరాజు,త్రినాధ్,కంచిబోయిన వెంకట సంతోష్,రాపర్తి దుర్గాప్రసాద్,కెవిఆర్ లక్ష్మి,చిట్టి భవాని,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయదుందుభి మ్రోగించిన రవీంద్ర భారతి విద్యార్థులు




( జనం రిపోర్టర్ ) : పదవ తరగతి ఫలితాల్లో రవీంద్ర భారతి విద్యార్థులు తమ సత్తాను చాటారు. క్రమశిక్షణనే ఆయుధంగా మలచి, నవీన పద్ధతులు , పురాతన విలువలు నానుడితో సుపరిచితమైన రవీంద్ర భారతి విద్యాసంస్థలు అందించిన ప్రోత్సాహం, విలువలతో కూడిన విజ్ఞానం, పాఠ్యప్రణాళికా రచనా విధానం, ఉపాధ్యాయులు అందించిన ప్రేరణ, తమ విజయానికి దోహదమయ్యాయి అని విజయాన్ని సాధించిన విద్యార్థులు పేర్కొన్నారు. తమ విద్యార్థులు సాధించిన విజయంతో తమకెంతో ఆనందంగా, సంతోషం గా ఉన్నదని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించడానికి మరింత ఉత్సాహంతో, ఉత్తేజముతో ప్రణాళికా విధానాన్ని రూపొందిస్తామని, ఇంత గొప్ప ఫలితాలు సాధించిన మా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ,అశీర్వదిస్తున్నాను అని రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ యం.యెస్.మణి అన్నారు.విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమించడానికి ,అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ స్థాయికి చేరుకున్నాం అని వుత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ యన్.వెంకటేష్ అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు తమకెంతో ముఖ్య మని,వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని వుత్తరాంధ్ర సీజీయం జీ.ఆర్ .వసంత అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం రమ్య హై స్కూల్ కోఆర్డినేటర్ సుధా లత ప్రిన్సిపల్స్ మరియు డివిజన్ ఇన్చార్జిలు శ్రావణ్ శ్రీనివాస్ బంగారు బాబులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# కార్మిక వర్గాన్ని బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కారు తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాలని తీవ్రతరం చేద్దాం...!

## 139వ. "మే డే" ను జయప్రదం చేయండి....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 23.బుధవారం గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయం లో భారత కార్మిక సంఘాల సమస్య ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో 139వ. మేడే వాల్పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ ... బిజెపి ఆర్ఎస్ఎస్ సర్కార్ కార్మిక వర్గం తో పాటు వివిధ రంగాలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, పైగా తమ న్యాయమైన సమస్యల పై పోరాడే ప్రజల్ని, కార్మికుల్ని, రైతుల ను అణిచివేతకు గురిచేస్తుందని, ప్రశ్నించే గొంతుల పై హిందుత్వ మతోన్మాద సర్ సర్కార్ ఫాసిస్టు చర్యలు కొనసాగిస్తుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 లేబర్ చట్టాలను నాలుగు కోడలుగా కుదించి కార్మికులను బడ పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టే కొత్రలకు ఒడిగట్టిందన్నారు. ఈ139వ. మే డే సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా లేబర్ కోడ్లు రద్దుచేసి గత కార్మిక చట్టాన్ని కొనసాగించాలని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడి ని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని, తదితర డిమాండ్స్ కోసం 139 మే డే ప్రత్యేకంగా ఐఎఫ్టీయు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము నెలకు 26.000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు ఐ రాజేశం, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్ ,కొంద్ర మొగిలి, ఎడ్ల రవికుమార్, సమ్మెట తిరుపతి, రమేష్ వెంకటస్వామి, దుర్గం పోచయ్య, నారాయణ, ప్రవీణ్, ప్రేమ్ కుమార్, లక్ష్మి, సుజాత. తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రేపల్లె బార్ అసోసియేషన్ నందు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రేపల్లె వారి సహకారంతో, రేపల్లె బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఫోకస్ కంటి హాస్పిటల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం ను ఏర్పాటు చేసియున్నారు, ఉదయం 10 గంటలకు ప్రిన్స్ పల్ జూనియర్ సివిల్ జడ్జి గారైన శ్రీమతి రూపశ్రీ గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారైన కుమారి గీతా భార్గవి గారు విచ్చేసి శిబిరం ను ప్రారంభించినారు.న్యాయమూర్తులు ముగ్గురూ, న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు, న్యాయవాది గుమాస్తా లు, మరియు కోర్టు సిబ్బంది(106 మంది )ఉచితముగా కంటి,బి.పి.షుగర్ టెస్టు లను చేయించుకొని యున్నారు . మధ్యాహ్నం 2 గంటల కు సీనియర్ సివిల్ జడ్జి గారైన శ్రీ టి.వెంకటేశ్వర్లు గారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రేపల్లె ఛైర్మన్ గారైన డా.వసంతం వీర రాఘవయ్య గారి నీ, జాయింట్ సెక్రటరీ గారైన కరీముల్లాగారిని, ఫోకస్ హాస్పిటల్ ఎం.డి.గారైన కిషోర్ గారి ని ఈ శిబిరం ను ఏర్పాటు చేసి నందుకు అభినందనలు తెలిపారు. గరిగిపాటి వెంకటగిరిధర్, ప్రెసిడెంట్, రేపల్లె బార్ అసోసియేషన్.

# పది ఫలితాలలో నారాయణ ప్రభంజనం



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలోని నారాయణ టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ నవాజ్ 600 మార్కులు గాను 597 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారని చెప్పారు. డి వెంకట్ 594 మార్కులతో స్కూల్ సెకండ్, కే విశ్వజా 590 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులలో 75 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. పది పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పాఠశాల తరపున అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో లంకమైన దిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూటికి నూరు శాతం పదో తరగతి పరీక్షల్లో విజయం సాధించిందని ఎంఈఓ రత్నశేఖర్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 590 మార్కులతో విజయం సాధించడం జరిగిందన్నారు పీటర్ ఉన్నత పాఠశాలలో ఓ విద్యార్థిని 588 మార్కులతో విజయం సాధించిందన్నారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఎంఈఓ తెలియజేశారు

# అక్రమ ఆర్ం ఆర్ ప్యాకేజ్ సొమ్ము 11, లక్షల 94 వేల, 180 రూపాయల రికవరీ...- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఏప్రిల్ 23.పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ప్రాజెక్టుల గురించి నిర్వహించిన భూసేకరణలో జరిగిన అక్రమ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపుల నుంచి 11 లక్షల 94 వేల 180 రూపాయల సోమ్ము రికవరీ చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని (మంగళం పల్లి గ్రామం ) నందు గతంలో సింగరేణి కొరకు జరిగిన భూసేకరణ లో మరణించిన వారి పేరు పై మంజూరైన, ఆర్ంఆర్ ప్యాకేజి నిధులు 11 లక్షల 94 వేల 180 రూపాయలను అక్రమాలకు పాల్పడి, నకిలీ రికార్డు సృష్టించి తప్పుడు గుర్తింపు పత్రాలను ఉపయోగించి, బ్యాంక్ ఖాతాను ప్రారంభించి, చట్ట విరుద్ధంగా తీసుకున్నారని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ తేల్చిందని, వీరు అందించిన నివేదిక ప్రకారం ఆ సోమ్ము రికవరి వసూలు చేశామని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ నివేదిక ప్రకారం అక్రమాలకు పాల్పడిన కల్వల సునీల్ కుమార్, కల్వవిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ల అనిల్ కుమార్, కల్వల విలీషా, కనుకుంట్ల శ్రీనివాస్, కూర్ర రాజేందర్, మోడీ శ్రీనివాస్ పై మంథని రెవిన్యూ డివిజన్ అధికారి గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు కేసు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం..



పొన్నూరు ఏప్రిల్ 23. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో నేడు గురువారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు డయిల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం జరుగునని డిపో మేనేజర్ టి.అజిత కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఆర్టీసీ డిపో అభివృద్ధి కి సంభందించిన అంశాలపై ప్రజలు సూచనలు,సలహాలు ఇవ్వాలని పేర్కొన్నారు. అమూల్యమైన సలహాలను డిపో మేనేజర్ టి. అజిత కుమారి కు 9959225267 ఫోన్ ద్వారా తెలియజేయగలరని ఆమె తెలిపారు. ప్రజలు సలహాలు ,సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.

# జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం నవాబుపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ఏప్రిల్ 23 ( జనం రిపోర్టర్ ) : జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహల్గామ్ లో నిన్న జరిగిన ఉగ్ర దాడిని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం జమ్మూకాశ్మీర్ అందమైన పర్యటక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు చాలా దురదృష్టకరం ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి దాడిలో మరణించిన కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నాం గాయపడిన కుటుంబాలకు మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాలకు ధైర్యాన్ని చేకూర్చాలి అదేవిధంగా ఉగ్రదాడి బాధితులను కేంద్ర ప్రభుత్వం అందుకొని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉన్నది దానికి బాధ్యులైన వారిని వెంటనే పట్టుకొని ఉరిశిక్ష అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం ఇలాంటి సమయంలో దేశ ప్రజలు అందరూ ఒకటై బాధ్యత కుటుంబాలకు అండగా నిలవాలని కోరుతున్నాం.

## గోదావరిఖని పట్టణంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ, మాత బోనాల పండుగ...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో తేదీ 22-ఏప్రిల్-2025 రాత్రి ప్రధాన చౌరస్తాలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ, గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాల, ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి, మార్కండేయ కాలనీలోని రేణుకా ఎల్లమ్మ, మాత దేవాలయం వరకు బోనాలతో భక్తులు పోటెత్తారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్, మహంకాళి స్వామి ఆధ్వర్యంలో.. ప్రధాన చౌరస్తాలో భక్తులకు ఆహ్వానం పలికే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజు ఠాకూర్



సతీమణి శ్రీమతి మానాలి ఠాకూర్ , నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, కాంగ్రెస్ పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ , పట్టా అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు, కాసిపేట శివాజీ ,రేణుక ఎల్లమ్మ, మాత దేవాలయ కమిటీ , గౌడ సంఘం నాయకులు, మెరుగు హనుమంత్ గౌడ్ , వంగా శ్రీనివాస్ గౌడ్ , బాలసాని స్వామి గౌడ్ , అంజయ్య గౌడ్ , లక్ష్మీపతి గౌడ్ , తో పాటు పలువురు సతీసమేతంగా రేణుక ఎల్లమ్మ మాతకు ఘనంగా పూజలు నిర్వహించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

## మండల టాపర్ గా విజయలక్ష్మి



నార్పల: మండల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలోనీ ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన మొత్తం 12 పాఠశాలల్లో బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులు 71శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి తెలిపారు. మండలంలో నేతాజీ పాఠశాలకు చెందిన విజయలక్ష్మి (582/600) మండల టాపర్ గా నిలిచిందని ఎం ఈ ఓ తెలిపారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో 85 మంది విద్యార్థులకు 51 మంది, బాలికల పాఠశాలలో 152 మంది విద్యార్థులకు 101 మంది, కేశేపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 84 మందికి 65 మంది, గూగుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మందికి 13 మంది, బండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26 మందికి 19 మంది, పప్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 29 మంది విద్యార్థులకు 20 మంది, నార్పల కస్తూర్బా గాంధీ పాఠశాలలో 39 మంది విద్యార్థులకు 33 మంది, పప్పూరు గురుకుల పాఠశాలలో 77 మందికి మందికి 68 మంది, నేతాజీ పాఠశాలలో 24 మంది విద్యార్థులకు 24 మంది , మిత్రా పాఠశాలలో 33 మంది విద్యార్థులకు 32 మంది, ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యు పాఠశాలలో 40 మందికి 39 మంది, సరస్వతీ విద్యా మందిరంలో 28 మందికి 27 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో బండ్లపల్లి గ్రామంలోని పాఠశాలకు చెందిన చరిత 578 మార్కులను సాధించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిలబడిందని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మండల విద్యా అధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి ఆయా పాఠశాలల యజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## మండల టాపర్ గా విజయలక్ష్మి




నార్పల ( జనం రిపోర్టర్ ) :: మండల కేంద్రంలోనీ ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన మొత్తం 12 పాఠశాలల్లో బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులు 71శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి తెలిపారు. మండలంలో నేతాజీ పాఠశాలకు చెందిన విజయలక్ష్మి (582/600) మండల టాపర్ గా నిలిచిందని ఎం ఈ ఓ తెలిపారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో 85 మంది విద్యార్థులకు 51 మంది, బాలికల పాఠశాలలో 152 మంది విద్యార్థులకు 101 మంది, కేశేపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 84 మందికి 65 మంది, గూగుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మందికి 13 మంది, బండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26 మందికి 19 మంది, పప్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 29 మంది విద్యార్థులకు 20 మంది, నార్పల కస్తూర్బా గాంధీ పాఠశాలలో 39 మంది విద్యార్థులకు 33 మంది, పప్పూరు గురుకుల పాఠశాలలో 77 మందికి మందికి 68 మంది, నేతాజీ పాఠశాలలో 24 మంది విద్యార్థులకు 24 మంది , మిత్రా పాఠశాలలో 33 మంది విద్యార్థులకు 32 మంది, ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యు పాఠశాలలో 40 మందికి 39 మంది, సరస్వతీ విద్యా మందిరంలో 28 మందికి 27 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో బండ్లపల్లి గ్రామంలోని పాఠశాలకు చెందిన చరిత 578 మార్కులను సాధించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిలబడిందని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మండల విద్యా అధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి ఆయా పాఠశాలల యజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ( ఎస్సీ) వర్గీకరణ చట్టం కేవలం రాష్ట్రాలకే పరిమితమా ?! కేంద్రానికి వర్తించదా ?!



పెదకాకాని దుగ్గిరాల ( జనం రిపోర్టర్ ) :సామాజిక న్యాయం అందించాల్సిన బాధ్యత రాష్ట్రాల కన్నా కేంద్రానికే ఎక్కువ !అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా...కేంద్రం ( ఎస్సీ) రిజర్వేషన్ల చట్టాన్ని రూపొందించాలిరాజ్యాంగ/న్యాయ సమీక్ష కోరుతూ ...ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి లేఖాస్త్రం / ఫిర్యాదు.సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనం, భారత ప్రజాస్వామ్య తత్వానికి/ పిపాసకు ప్రతిబింబం మరియు అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి దర్పణం అయిన %ూజ% ( ఎస్సీ) రిజర్వేషన్ల వర్గీకరణ అనే 7 దశాబ్దాల పైబడిన సుధీర్ఘ %ు% సంక్లిష్ట సమస్యను సరళతరం చేస్తూ - పరిష్కరిస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాలు %ు% కేంద్ర పాలిత ప్రాంతాలకు(%ూజ%)ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకు స్వేచ్ఛ / అధికారం కల్పిస్తూ ఆగస్టు 1, 2024 దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు 7గురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చారిత్రక %ు% సంచలన తీర్పుతో పాటు భవిష్యత్ లో అన్ని రాష్ట్రాల శాసన వ్యవస్థలు తప్పక అనుసరించాల్సిన సబార్డినేట్/ డెలిగేటెడ్ లా" ను వెలువరించిన దృగ్విషయం అందరికీ విదితమే. సదరు తీర్పు అంబేద్కర్ రాజ్యాంగం లోని ఆర్టికల్ 14, 15, 16, 341, %ు% 365 లను ఇంటర్ ప్లే చేస్తూ %ూజ% ( ఎస్సీ) రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకు దేశ అత్యున్నత శాసన ( చట్ట) వ్యవస్థ , ప్రజాస్వామ్యానికి దేవాలయం పార్లమెంటు లో తప్పనిసరిగా రాజ్యాంగ సవరణ చేయాలనే స్థిరమైన భ్రమలను పటాపంచలు చేస్తూ నవంబర్ 5, 2004 న తానే ఇచ్చిన వర్గీకరణ వ్యతిరేక తీర్పును రద్దు చేస్తూ వర్గీకరణకు అనుకూలంగా అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి అద్దం పడుతూ ఒక క్రియాశీల %ు% ప్రగతిశీల తీర్పు ఇవ్వడం ముదావహం. నిజానికి వర్గీకరణ చట్టం చేయాల్సిన భారత అత్యున్నత చట్ట వ్యవస్థ ( పార్లమెంటు) దశాబ్దాల సుదీర్ఘ కాలం రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటైన వివిధ కమీషన్ల నివేదికలను తుంగలో తొక్కి దేశంలో సుమారు 25 కోట్ల ఎస్సీ ఉప కులాలకు సామాజిక న్యాయాన్ని దూరం చేసి వారి రాజ్యాంగ హక్కులను కాలరాసి రాజకీయ %ు% రాజ్యాంగ సంక్షోభాన్ని సృష్టించి పార్లమెంటు పవిత్రతకు తీవ్ర విఘాతం సృష్టించే విధంగా నిస్సిగ్గుగా ప్రవర్తించిన నేపథ్యంలో భారత న్యాయవ్యవస్థ (సుప్రీం కోర్టు) కు కల్పించిన పార్లమెంటును కూడా తలదన్నే / అధిగమించే విశిష్ట హక్కులు / అధికారాల ద్వారా వర్గీకరణ చట్టబద్దతకు అవకాశం ఏర్పడిందని మనం భావించాలి.సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తన చారిత్రక %ు% సంచలన తీర్పు ద్వారా అన్ని రాష్ట్రాలకు %ు% కేంద్రపాలిత ప్రాంతాలకు వర్గీకరణ చట్ట భద్రతకు అవకాశం కల్పించినప్పటికి కేంద్ర ప్రభుత్వంలో / పరిధిలో సదరు తీర్పును వర్తింపజేయక పోవడం గర్హనీయం. అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు కేంద్రంలో కూడా ఎస్సిల్లోని అన్ని సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం అందాలంటే వర్గీకరణ చట్టం అము చేయాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. కేంద్ర పరిధిలోని విద్యా, ఉద్యోగ, రాజకీయ మరియు సంక్షేమ రంగాల్లో వర్గీకరణ అమలు అయిన నాడే దేశ ప్రజాస్వామ్య తత్వానికి అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి సార్ధకత చేకూరుతుందని భావిస్తూ సమాఖ్య భారత దేశంలో కేంద్రం ప్రభుత్వం కూడా %ూజ% (ఎస్సీ) రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసే విధంగా నాటి తీర్పు ( దవిందర్ సింగ్ %ూ% స్టేట్ అప్ పంజాబ్) పై రాజ్యాంగ / న్యాయ సమీక్ష చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేస్తున్నాను / లేఖాస్త్రం సంధిస్తున్నాను

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుభాకాంక్షలు




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం: రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన మన రామగుండం విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా, కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, ప్రిన్సిపల్, కరీంనగర్ ప్రిన్సిపల్ తదితర ముఖ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే , "రామగుండం నియోజకవర్గంలో ఉన్న కళాశాలలు అత్యంత అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ప్రతిభను చాటుతున్నారు.




హైదరాబాదులో ఉన్న నారాయణ, చైతన్య వంటి ప్రైవేట్ కళాశాలలతో పోలిస్తే అధిక ఫీజులు లేకుండా, మన ప్రాంత విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని గర్వంగా ఉంది," అని పేర్కొన్నారు. స్టేట్ ఎంపీసీ2 విభాగంలో 994 మార్కులు సాధించిన విద్యార్థిని, ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాక, ఎంపీసీ, బైపీసీ, సీఈసీ తదితర అన్ని బ్రాంచ్‌లలో విజయం సాధించిన విద్యార్థులకు, స్టాఫ్, లెక్చరర్లకు అభినందనలు తెలిపారు.

## కాశ్మీర్ హత్యాకాండకు ఖండన... సీపీఐ ఎం.ఎల్.మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్....



రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం: ఏప్రిల్ 23.లష్కరే తోయిబా అనుబంధ సంస్థ "ది రెసిస్టెన్స్ ఫ్రంట్' నిన్న పహెల్గామ్లో జరిపిన భయంకరమైన ఉగ్రవాద దాడిని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్-లెనినిస్ట్) మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ నిర్ద్వంద్వంగా ఖండిస్తోంది. ఈ దాడిలో ఇద్దరు విదేశీయులు, ఇద్దరు స్థానికులు సహా కనీసం 26 మంది మరణించారు. గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉంది. భారత కమ్యూనిస్టు పార్టీ (ఎం.ఎల్) మాస్ లైన్ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నది. ఈ భయంకరమైన ఉగ్రవాద దాడి కాశ్మీర్ మొత్తం పరిస్థితిని పూర్తిగా స్థిరీకరించాలన్న మోదీ ప్రభుత్వ వాదనలోని ఖాళీని స్పష్టంగా బయటపెడుతుంది. ఆర్టికల్ 370 రద్దు చేసి, పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం, రాజకీయ సమస్యకు సరైన సమాధానం కాదని ఈ సంఘటన మరోసారి రుజువు చేస్తుంది. ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని అర్థవంతమైన రాజకీయ ప్రక్రియ మాత్రమే ప్రాథమిక అవసరం. మతతత్వ శక్తులు, ముఖ్యంగా హిందూత్వ శక్తులు మతతత్వ ధ్రువణత కోసం చేసే ప్రతి ప్రయత్నాన్ని ప్రతిఘటించాలని మేము భారత ప్రజలకు, ప్రధానంగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. కాశ్మీర్ ప్రజలు ఇప్పటికే ఈ ఉగ్రవాద దాడిని బహిరంగంగా ఖండిస్తున్నారు.

## అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు అక్రమార్కులకు అధికారుల అండదండలు

### బోడుప్పల్ లో పర్మిషన్లకు మించి అంతస్థుల నిర్మాణాలు

### జేబులు నింపుకుంటున్న అధికారులు ,మున్సిపల్ సిబ్బంది



బోడుప్పల్ ,(జనం రిపోర్టర్) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్లో మల్లాపూర్ మెయిన్ రోడ్ లో సెల్లార్ అక్రమ భవన నిర్మాణం. ఇలా నిబంధనలు విస్మరిస్తూ ఇండ్లను నిర్మిస్తున్న అడిగే నాధుడే లేకుండా పోయారు. అక్రమ సెల్లార్ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఎందుకంటే వారి జేబులు నిండితే సరిపోతుంది. బోడుప్పల్ మున్సిపల్ కి రావలసిన రాబడికి ఎంత నష్టం వచ్చిన పర్వాలేదు. మున్సిపల్ ఆదాయానికి భారీ గండి పడిన మున్సిపల్ సిబ్బందికి పర్వాలేదు. అధికారులు, సిబ్బంది తమ జేబులు నింపుకుంటూ నిబంధనలను తుంగలో తోక్కేస్తున్నారు. ఎవరైనా పేదలు, మధ్యతరగతి, అమాయకులు అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు కొనసాగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. అదే అధికారుల జేబులు తడిపిన వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులకు మించి, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇల్లు నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 10 వ తరగతి ఫలితాల్లో 567 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన ఎన్ చైత్ర



మడకశిర జనం రిపోర్టర్ :అమరాపురం మండలం కే శివరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయ ప్రభంజనాన్ని కొనసాగించారు 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. ఇందులో పాఠశాల పదవ తరగతి ఫలితాల చరిత్రలో మొట్టమొదటిసారిగా అద్భుతమైన మార్కులతో ఎన్ చైత్ర 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి ఆ పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. పాఠశాల స్థాయిలో ఎన్ చైత్ర 567 మార్కులతో ప్రథమ స్థానాన్ని, పి రంగస్వామి 537 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బి దిలీప్ 441 మార్కులతో తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ అఖండ విజయాన్ని సాధించడం మా పాఠశాలకు గర్వకారణం అని పాఠశాల యాజమాన్య కమిటీ అభినందించింది ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో,అంకితభావం గల అనుభవజ్ఞులైన సిబ్బందిని కలిగి ఉండటం మా పాఠశాల బలమని ఈ స్థాయి విజయం సాధించడం మా విద్యార్థుల సామర్థ్యానికి ప్రతీక అని మా పాఠశాల నందు 41 మంది విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ కొనియాడారు ప్రభుత్వ పాఠశాల అంటే ఒక నమ్మకమని, అది ఈ ఫలితాలతో వెల్లడైందని విద్యార్థి తల్లిదండ్రులు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి , ఈ లక్ష్మమ్మ దంపతులకు హర్షం వ్యక్తం చేశారు ఇదంతా అనుభవజ్ఞులైన సిబ్బంది వల్లే సాధ్యమైందని విజేతల తల్లిదండ్రులు తెలిపారు ఇంతటి గొప్ప ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ,పూర్వ విద్యార్థులు కొనియాడారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా



నార్పల(జనం రిపోర్టర్) :భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందువులపై ఉగ్రవాద దాడిని ఖండిస్తూ నార్పల పాత బస్టాండ్ సర్కిల్ లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. దాడిలో అమరులయిన 26 మంది ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది. ఖాబర్దార్ ఖబర్దార్ ఉగ్రవాదం ఖబర్దార్ నినాదాలు తో నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమం లో హిందూ బంధువులు దేశ భక్తులు అందరు పాల్గొన్నారు

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కొత్తగడిలో వర్షిత ఇంటర్ సెకండియర్ లో ప్రతిభ చాటారు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 23( జనం రిపోర్టర్)ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో 985 మార్కులతో సత్తా చాటిన శంఖం వర్షితఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇంటర్ సెకండ్ ఇయర్ బైపిసి లో 985 మార్కులతో ఏ గ్రేడ్ తో శంఖం వర్షిత ప్రతిభ చాటింది. భార్వది గ్రామానికి చెందిన శంఖం గోపాల్ సునీత దంపతుల కూతురు బైపిసి సెకండ్ ఇయర్లో 1000 మార్కులకు 985 మార్కులు సాధించి ఏ గ్రేడ్ తో ఉత్తీర్ణత సాధించడంతో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సాయిలత అభినందించి, లెక్చరర్స్ తోపాటు విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి సర్కార్ దళితులపై దాడులు దళితులను గ్రామ బహిష్కరణ చేసిన స్పందించని కూటమి ప్రభుత్వం



మడకశిర (జనం రిపోర్టర్) :సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాజంపేట లో మాదిగపల్లెకి గ్రామానికి చెందిన దళితులను వివక్షకు గురి చేసిన సంఘటన కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు ఈ ఆధునిక యుగంలో దళితవాడలు ఇంకా వెలివేతలకు గురి అవుతున్నాయి అంటే మనం ఏసమాజంలోఉన్నాంఅనేదిసిగ్గుతో తలదించుకోవాల్సిన గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా ఎవరు మాత్రం ఎస్సీ కులం లో పుట్టాలని కోరుకుంటారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి అంతేకాకుండామూడు రోజుల క్రితం స్వయానా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న (ఇలాకా )పిఠాపురం నియోజకవర్గంలో కూడా దళితులను సాంఘిక బహిష్కరణ గురిచేసి దళితులకు ఎటువంటి నిత్యావసరాలు ఇవ్వొద్దని వారందరినీ వెలివేసిన పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వంది దళితవాడల మీద దాడులు జరుగుతున్నాయి,ఎన్నికల సమయంలో ఓట్లయితే కావాలి ఆ సమయంలో అన్ని కుల మతాలు ఒక్కటే ఎన్నికల తర్వాత దళితులను ఇలా చేయడం చాలా దారుణం దళిత మహిళల మానప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి ఈ ప్రభుత్వానికి ఏమ పట్టట్లేదు ఈ ప్రభుత్వానికి దళితులంటే చిన్నచూపు ని ఇటీవల జరిగిన ఘటనలే ఉదాహరణంగా చెప్పవచ్చు ఇప్పటికైనా దళితులపై చంద్రబాబుకు ప్రేమ ఉంటే దాడులు బహిష్కరణలు అరికట్టి అన్ని వర్గాల ప్రజల సమానంగా దళితులు ను కూడా అభివృద్ధి చేయాలి లేకపోతే ఈ ప్రభుత్వం దళిత ద్రోహిగా ప్రభుత్వంగా నిలిచిపోతుంది అనేదానికి ఏ మాత్రం సందేశం లేదు అని అర్థమవుతుంది వైఎస్ఆర్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు నరసింహమూర్తి పేర్కొన్నారు

## శ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి నాలుగోవ వార్షికోత్సవం కార్యక్రమం



నార్పల మండలం(జనం రిపోర్టర్) : బి పప్పూరు గ్రామం లో శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం 4వ వార్షికోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ , టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు స్వామి వారిని దర్శించుకొని ప్రతేక పూజలు నిర్వహించి,అక్కడ అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం ఆ గ్రామం లో అభివృద్ధి పనులు చేయుటకు తమ వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. అలాగే నిర్మాణం లో ఉన్న శివాలయన్ని సందర్శించి అక్కడ కమిటీ హాలు నిర్మి%శీ%చుటకు కృషి చేస్తామన్నారు. ఆలం నరసానాయుడు మాట్లాడుతూ గ్రామస్తులు పిలుపు మేరకు అంబికా లక్ష్మి నారాయణ వచ్చి ఇచ్చిన హామీ నెరవేరుస్తానని చెప్పడం తో హర్ష%శీ% వ్యక్తం చేసారు.మరియు నార్పల మండలం లోని గ్రామాలు అభివృద్ధి కొరకు అంబికా లక్ష్మీనారాయణ గూగూడు గ్రామాన్ని దత్తకు తీసుకోని గ్రామం లో ని జంట ఆలయాలు శ్రీ శ్రీ కుళ్లాయిస్వామి,ఆంజినేయస్వామి ఆలయాలను అభివృద్ధి చేస్తాన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టు రంగారెడ్డి,రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేశ్వరనాయుడు, మండల పార్టీ కన్వీనర్ ఎర్రినాగప్ప,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ తలారి కుళ్లాయప్ప,క్లస్టర్ ఇంచార్జ్ పి ఎల్ లక్ష్మి నారాయణ,రాఘవనాయుడు,లక్ష్మి నాయుడు,తిప్పన్న,జాఫర్,రాజన్న పప్పూరు గ్రామ నాయకులు సత్తి, సుధాకర్,గుత్తా నాయుడు, సంజీవ్,తిరుపతి నాయుడు, నరసన్న తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ వార్షిక దినోత్సవ -అభినందన్ యొక్క వేడుకలు విజయవంతం




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :ఆరోగ్యం,జ్ఞానం, నైపుణ్యం ప్రస్తుత డిజిటల్ విద్యా వ్యవస్థకు ముఖ్యమైన పారామితులు,పాత్ర కీలకము అని ముఖ్య అతిథి,కిట్స్ వరంగల్‌లోని కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ప్రభాకరా చారి సగర్వంగా వెల్లడిహనుమకొండ జిల్లా తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ టీజీ ఆర్ఎస్ –జి హసన్పర్తి విద్యార్థుల ప్రయోజనం కోసం అభినందన్ అనే శీర్షికతో వార్షిక దినోత్సవాన్ని జరుపుకుంది. ఇది ఉత్సాహం, గొప్ప సంతోషంతో ఒత్తిడిని నిర్మూలించింది.ఈ కార్యక్రమం విద్యార్థుల స్వాభావిక ప్రతిభ, సృజనాత్మకత మరియు ఏడాది పొడవునా సాధించిన విజయాలను ప్రదర్శించిందని ప్రిన్సిపాల్ కె. అశోక రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా గత కొన్ని సంవత్సరాలుగా విద్యా నైపుణ్యం, క్రీడా విజయాలు మరియు పాఠ్యేతర కార్యకలాపాలలో రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు 100 కంటే ఎక్కువ అవార్డులను పంపిణీ చేశారు అని ప్రిన్సిపాల్ సగర్వంగా తెలిపారు.ఈ కార్యక్రమం ఏటీపీ వి. లీల స్వాగత ప్రసంగంతో మరియు ప్రిన్సిపాల్ కె.అశోక రెడ్డి విద్యా నైపుణ్యం గురించి సంక్షిప్త గమనికతో ప్రారంభమైంది, తరువాత నృత్యం,సంగీతంతో సహా వరుస ప్రదర్శనలు జరిగాయి.విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ నైపుణ్యాలను మరియు ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి,కిట్స్ వరంగల్‌లోని కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు జెవివి తెలంగాణ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ డి.ప్రభాకరా చారి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆత్మగౌరవాన్ని సాధించడానికి వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం మరియు వైఖరిని పెంపొందించుకోవాలని సూచించారు. బాలిక దేశానికి గర్వకారణం కాబట్టి వారు పాఠశాల విద్య ప్రారంభం నుండి క్రమబద్ధంగా జీవితాన్ని గడపాలి.ఆరోగ్యం, జ్ఞానం మరియు నైపుణ్యం ప్రస్తుత డిజిటల్ విద్యా వ్యవస్థకు ముఖ్యమైన పారామితులు అని సగర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులు (రిటైర్డ్)ఎఇ ఓ రామకృష్ణరాజు, (శ్రీ అజయ్ స్మైల్ ఫౌండేషన్, (శ్రీపతి గౌడ్ మాజీ ) ఎస్ఎంసి ప్రసంగించారు,యువ మనస్సులను పెంపొందించడంలో మరియు విద్యార్థులను రాణించేలా ప్రోత్సహించడంలో పాఠశాల చేస్తున్న కృషిని కొనియాడారు. అధ్యాపక మరియు బోధనేతర సోదరులు రాజకుమారి, కె.ఎన్.తులసి, డి.విజయలక్ష్మి, డి.సుచరిత, పి.సుధారాణి, జి.అరుణ కుమారి, ఎం.శ్వేత, ఎం.శ్రీలత, వి.ప్రసూన, కె.ఎన్.వి.రాజగోపాల్,చాంద్ సుల్తానా,డి. జయసీతారామ్, డి. జయసీతారామ్ ,ముబీనా, ఎన్.వినయ్ అవార్డు గ్రహీతలను మరియు పాల్గొన్న విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.పాల్గొన్న వారందరికీ, నిర్వాహకులకు మరియు అతిథులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వార్షిక దినోత్సవ వేడుక కృతజ్ఞతా ప్రసంగంతో ముగిసింది. ఈ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించింది, ఇది పాఠశాల సమగ్ర విద్య పట్ల నిబద్ధతను ప్రతిబింబిన్చింది.




## బాలచంద్ర 14 సంవత్సరాలు లేని,పరిస్థితి




నార్పల మండలం(జనం రిపోర్టర్) : సిద్ధలాచర్ల గ్రామం మాదిగ కాలనీ నివాసులైన భవాని మేనిగా బాలచంద్ర 14 సంవత్సరాలు పిల్లోడు 14 సంవత్సరాలైనా నడవలేని పరిస్థితి



నరాలు వీక్నెస్ ఎక్కడ పోయినా ఎత్తుకొనే పోవాలా ఓ మంచి కావు దారే ఉండాలి అట్లా వాళ్లకు ప్రభుత్వం గుర్తించి 15000 పింఛనీయాలని చెప్పి ఎమ్మార్పీఎస్ డిమాండ్

## పహాల్గం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి సేవ ఫౌండేషన్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్పల్లి (జనం రిపోర్టర్) :జమ్ము కాశ్మీర్ కు వచ్చిన పర్యాటకులను పహల్గం ప్రాంతం వద్ద రాక్షసంగా చంపిన ఉగ్రవాదులను పట్టుకొని ఉరితీయాలని శంకర్పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ డిమాండ్ చేశారు. మానసిక ఆనందం కోసం వచ్చిన పర్యాటకులను సిగ్గులేకుండా దాడి చేసి చంపడం ఆడవాళ్లు చేసే పని అని ఆగ్రహం వ్యక్తం చేశారు ధైర్యం ఉంటే భారత ఆర్మీతో ఎదురుగా పోరాడాలని సవాలు విసిరారు చనిపోయిన వారి కుటుంబాలకు శాంతి కలగాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ సంతాపాన్ని ప్రకటించింది.

## ఉగ్రవాద దాడిని ఖండిస్తూ,26, మంది అమరులైన, వారికి కొవ్వొత్తులతో సానుభూతి తెలిపారు




నార్పల(జనం రిపోర్టర్) :జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందువులపై ఉగ్రవాద దాడిని ఖండిస్తూ



నార్పల పాత బస్టాండ్ సర్కిల్ లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. దాడిలో అమరులయిన 26 మంది ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది. ఖాబర్దార్ ఖబర్దార్ ఉగ్రవాదం ఖబర్దార్ నినాదాలు తో నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమం లో హిందూ బంధువులు దేశ భక్తులు అందరు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాలలో మెరిసిన ఆణిముత్యం






నార్పల (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన చరిత పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600కి 577 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని నిరూపించింది. బండ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగైన మార్కులను సాధించి తమ పాఠశాలకు ప్రీతి ప్రతిష్టలను సాధించి పెట్టిన చరితను పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూల మాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యులు బొలికొండ చంద్రశేఖర్, హెడ్మాస్టర్ కే. అబ్దుల్ మునాఫ్, పిదప శ్రీదేవి రెడ్డి, కళావతి, శివశంకర్, రాజశేఖర్, శేషగిరి, కాటమయ్య, హైదర్ భాషా, కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎలేశ్వరం బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పదోతరగతి ఫలితాల్లో 96.5% ఉత్తీర్ణత



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్) :ఎలేశ్వరం బి.ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు ఈ ఏడాది విడుదలైన పదోతరగతి ( ఎస్ ఎస్ సి ) ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 74 మంది ఉత్తీర్ణులయ్యారు. గురుకులం సాధించిన 96.5% ఉత్తీర్ణత శాతం రాష్ట్ర స్థాయిలోనూ ప్రశంసనీయంగా నిలిచింది.ఈ ఫలితాల్లో టి. మాహి అత్యధికంగా 560 మార్కులు సాధించి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ఎం. అమృత 533 మార్కులతో రెండవ స్థానం, బి. లలిత 523 మార్కులతో మూడవ స్థానం పొందారు.విజేతలను ప్రిన్సిపాల్ మరియు బోధన సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషికి తోడుగా, ఉపాధ్యాయుల మార్గదర్శకత, తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి ప్రధాన కారణమని వారు తెలిపారు.ఎలేశ్వరం బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ఈ సఫలతతో తన ప్రతిష్టను మరింత పెంచుకుంది. విజేతలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు, భవిష్యత్తు విద్యారంగంలో విజయాలు సాధించాలని కోరుకుంటూ అభినందనలు.

## సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు









నందలూరు, (జనం రిపోర్టర్) :రాష్ట్రంలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది .ఈ ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు.పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తురక మణిదీప్ 589 మార్కులతో మండల టాపర్ గా నిలిచాడు. అదే పాఠశాలకు చెందిన షణ్ముఖ శ్రీనివాస్ 578 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థిని షేక్ హుమారియ తస్నీం 581 మార్కులతో రెండో స్థానం సాధించగామహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినిలు కె.వెంకట శైలజ 579, పి.కాశీవిశాలాక్షి 577, బి.ప్రణవి 574 లు మార్కులు సాధించారు. 74 మంది పరీక్షలకు హాజరవ్వగా 71 మంది ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యారు.100 % ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు ప్రిన్సిపల్ నాగేశ్వరి, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 422 మంది విద్యార్థులు పాసై 74.69 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు.

## ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన మృతులకు బిజెపి కొవ్వొత్తుల ర్యాలీ




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :కాశ్మీర్లోని పహాల్గాం లో ఉగ్రమూకలు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మృతి చెందిన సంఘటన నిరసిస్తూ బుధవారం రాత్రి అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి నగర శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మలకు శాంతి కలగాలని నాయకులు కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఈ చర్యకు పాల్పడ్డట్లు బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య ఆరోపించారు. కేవలం హిందువులనే కాల్చి చంపడానికి ఆమె పూర్తిగా ఖండించారు. పాకిస్తాన్లో ఓ మంత్రి వారం క్రితమే వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని వెంటనే ఇలాంటి చర్యలకు ఉగ్ర మూకలు పాల్పడ్డారని ఆరోపించారు. భారత ప్రభుత్వం వెంటనే ఉగ్రమూకలను అంతమొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం రాజు, క్యామ భాస్కర్, నరాల నారాయణ, మరాటి అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, మంగ అంజి, నరాల సిద్ధిరాములు. మల్లారెడ్డి, హరి, వెంకటేష్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొమ్మరాజ్ పెట్ మండలాన్ని పలు గ్రామాలు రైస్ మిల్లు ను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: బొమ్రాజ్ పెట్ (జనం రిపోర్టర్) :వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా బొమ్మరాజ్ పేట మండలం ఏర్పుమర్ల గ్రామం లోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంట్ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలపడం జరిగింది. ఇప్పుడే కోతలు మొదలైనట్లుగా తెలుపుతూ పూర్తిస్థాయిలో నెలాఖరుకల్లా అన్ని



కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం వస్తుందని తెలియజేయడం జరిగింది, అంతేకాకుండా గౌరారం గ్రామంలోని శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీస్ నీ కూడా తనిఖీ చేయడం జరిగింది, సంబంధిత రైస్ మిల్క్ ని కూడా వెంటనే సీఎంఆర్ దాన్యం ప్రభుత్వమునకు చెల్లించాలని కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది, అంతేకాకుండా బ్యాంక్ గ్యారంటీ కూడా ఇవ్వాలని అందరి రైసుమిల్లర్స్ కి తెలియజేయడం జరిగింది. ఇట్టి తనిఖీల లో డిఎస్ఓ వి మోహన్ బాబు, డిఎం శ్రీ డి మోహన్ కృష్ణ మరియు డిప్యూటీ తాసిల్దార్ గణపతి కూడా ఈ యొక్క ఇన్స్పెక్షన్స్ లో పాల్గొనడం జరిగింది.

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: హిందూ, విశ్వహిందూ పరిషత్, ముస్లిం సంఘాలు




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్పల్లి (జనం రిపోర్టర్) :శంకర్‌పల్లి: ఏప్రిల్ 23: జమ్ము కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని శంకర్‌పల్లి మండల, మున్సిపల్ హిందూ, విశ్వహిందూ పరిషత్, ముస్లిం సంఘాల నాయకులు అన్నారు. బుధవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో కొవ్వతులతో వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని అన్నారు. భారత్ తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ను లేకుండా చేస్తామని హెచ్చరించారు.

## ఫెడ్ చీఫ్‌ను తొలగించే ఉద్దేశం లేదు



వాషింగ్టన్ : అమెరికా ఫెడరల్ చీఫ్ జెరోమ్ పావెల్‌ను తొలగించడం లేదని అధ్యక్షులు ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రతీకార సుంకాలతో ద్రవ్యోల్బణం పెరగనుందని ఇటీవల జెరోమ్ పావెల్ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్‌పై ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయనను పదవి నుండి తొలగిస్తారంటూ ప్రపంచమార్కెట్లలో ఆందోళనను రేకెత్తించాయి. ఈ అంశంపై మంగళవారం ట్రంప్ స్పందించారు. జెరోమ్‌ను తొలగించే ఉద్దేశ్యం తనకు లేదని అన్నారు. వడ్డీరేట్లను తగ్గించడంపై పావెల్ మెరుగ్గా స్పందించాల్సివుందని తాను కోరుకుంటున్నానని అన్నారు. వడ్డీ రేట్లను తగ్గించడానికి ఇది సరైన సమయమని అన్నారు. చైనాపై విధించిన ప్రతీకార సుంకాలపై ట్రంప్ వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. ”145 శాతం సుంకాలు చాలా అధిక స్థాయి అని, ఇది గణనీయంగా తగ్గుతుంది’’ అని ట్రంప్ మంగళవారం అంగీకరించారు. చైనా నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయని, కానీ సున్నా మాత్రం కావని అన్నారు. చైనా తమతో ఏదైనా ఒప్పందాన్ని కుదుర్చుకోవాల్సిందేనని అన్నారు.

## కేరళ సిఎం పినరయి విజయన్ విచారం



జమ్మూ కాశ్మీర్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో ఎంతోమంది అమాయకులు ప్రాణాలను కోల్పోయారు. దీనిపై కేరళ సిఎం పినరయి విజయన్ విచారాన్ని వ్యక్తం చేశారు. అక్కడ ఎర్నాంకులమ్‌కు చెందిన వ్యక్తి కూడా మరణించారు. జమ్మూ కాశ్మీర్‌కు వెళ్లిన కేరళ హైకోర్టు న్యాయవాదులు, ఎమ్మెల్యేలు తృటిలో తప్పించుకున్నారు. ఈ మేరకు కేరళ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ వివరాలు వెల్లడించింది. ” జమ్మూ కాశ్మీర్ పర్యటనకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిల్ కే నరేంద్రన్, జస్టిస్ పీజీ అజిత్ కుమార్, జస్టిస్ జి.గిరీష్.. ఎమ్మెల్యేలు ముకేశ్, కేపీఏ మజీద్, టి. సిద్ధిక్, కె.అన్నాలన్ వెళ్లారు. ఉగ్రవాదుల దాడి నుంచి తృటిలో తప్పించుకున్నారు. ప్రస్తుతం శ్రీనగర్‌లో ఉన్నారు. వీరంతా సురక్షితంగా ఉన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో చిక్కుకున్న ప్రజలను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం ” అని వెల్లడించింది. ఈ ఘటనపై సిఎం పినరయి విజయన్ విచారం వ్యక్తం చేశారు. ” ఎర్నాంకులమ్‌కు చెందిన వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. అతడి కుటుంబసభ్యులను జాగ్రత్తగా ఇంటికి చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తాం ” అని ముఖ్యమంత్రి తెలిపారు” అని సీఎంవో పేర్కొంది. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో కొచ్చిలోని ఎడపల్లికి చెందిన ఎన్. రామచంద్రన్ ప్రాణాలు కోల్పోయారు. కాగా.. పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు పురుషులే లక్ష్యంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

## న్యూజెర్సీ నుండి 3,000 మంది నివాసితుల తరలింపు



న్యూయార్క్ : అమెరికాలోని న్యూజెర్సీలో కార్చిచ్చు వ్యాపించడంతో సుమారు 3,000మంది నివాసితులను ఖాళీ చేయించారు. కార్చిచ్చుతో వేలాది ఎకరాలు దగ్ధమయ్యాయని, వందలాది నిర్మాణాలకు ముప్పు కలిగిస్తోందని రాష్ట్ర అగ్నిమాపక దళం మంగళవారం తెలిపింది. రాత్రి 10.30 గంటలకు ఓషన్ కౌంటీలో కార్చిచ్చు ప్రారంభమైందని, పది శాతం అదుపులోకి వచ్చాయని న్యూ జెర్సీ ఫారెస్ట్ ఫైర్ సర్వీస్ సోషల్‌మీడియా ఖాతా ఎక్స్‌లో పేర్కొంది. 3,200 ఎకరాల్లో మంటలు చెలరేగాయని మొదట నివేదించింది. రెండు గంటల అనంతరం మంటలు 8,500 ఎకరాల (3,440 హెక్టార్లు)కు వ్యాపించాయని పేర్కొంది. అగ్నిమాపక యంత్రాలు, బుల్డోజర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందితో పాటు అనేక మంది అగ్నిమాపక, రెస్క్యూ సిబ్బందిని మోహరించినట్లు అగ్నిమాపక సంస్థ తెలిపింది. కార్చిచ్చు చెలరేగడానికి గల కారణాలపై విచారణ చేపడుతున్నట్లు వెల్లడించింది. ఈ అంశంపై బుధవారం మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికా తూర్పు తీరంలో అతిపెద్ద రక్షిత ప్రాంతాలలో ఒకటైన పైన్ బారెన్స్‌లో మంటలు చెలరేగాయని స్థానిక మీడియా తెలిపింది. న్యూజెర్సీని కరువు ప్రాంతంగా రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ శాఖ మార్చిలో ప్రకటించింది. కార్చిచ్చుతో సుమారు 25,000 మందికి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని జెర్సీ సెంట్రల్ పవర్ అండ్ లైట్ ఎక్స్‌లో పేర్కొంది. కార్చిచ్చు కారణంగా న్యూజెర్సీ రాష్ట్రం గుండా వెళ్లే గార్డెన్ స్టేట్ పార్క్‌వేలోని ఒక విభాగాన్ని కూడా మూసివేసినట్లు తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో రికార్డు.. 600కు 600 మార్కులు



అమరావతి: ఎపిలో పదో పరగతి పరీక్షల ఫలితాల్లో కాకినాడ విద్యార్థిని చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకూ ఎవరికీ సాధ్యం కాని అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంది. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కాకినాడకు చెందిన విద్యార్థిని యల్ల నేహాంజని 600కు 600 మార్కులు సాధించింది. వందకు వందశాతం మార్కులు తెచ్చుకున్న తొలి విద్యార్థినిగా నేహాంజని నిలిచింది. దీంతో ఆమెపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా.. ఎపి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90% ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని, 1,680 పాఠశాలలు 100% ఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు.

# పురాతన ఆలయాలకు నిలయం.. పిల్లలమర్రి

### చరిత్రకు సజీవ సాక్ష్యం
### ఆదరణలేక శిథిలమవుతున్న శిల్పకళా సంపద
### పట్టించుకోని ప్రభుత్వం



తాళ్లగడ్డ (సూర్యాపేట): పిల్లలమర్రి ఆ పేరు వింటే నే చారిత్రక కట్టడాలు గుర్తుకువస్తాయి. ఆధ్యాత్మిక భావం ఉప్పొంగుతుంది. ఇక్కడ కాకతీయుల కాలంలో నిర్మించిన నామేశ్వర, ఎరకేశ్వర దేవాలయాలు దశాబ్దాలు దాటినా నేటికీ శిల్పకళా సంపద చరిత్రకు సజీవసాక్ష్యంగా నిలిచాయి. గొప్ప కళాకృతుల సౌందర్యం ఉట్టిపడే ఈ ఆలయాలకు నేడు ఆదరణ కరువైంది. పాలకులు పట్టించుకోకపోవడంతో భావితరాలకు అందించాల్సిన ఆధ్యాత్మిక సంపదకు రక్షణ లేకుండాపోయింది. ప్రభుత్వం చొరవ చూపి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని భక్తులు కోరుతున్నారు.

### నామేశ్వర ఆలయ నిర్మాణ వృత్తాంతం

కాకతీయ రాజు గణపతిదేవుడి పరిపాలనా కాలంలో రేచర్ల నామిరెడ్డి ప్రస్తుతం పిల్లలమర్రి గ్రామం ఉన్న ప్రాంతానికి సామంతరాజుగా ఉండేవారు. వీరు శైవారాధికులు కావడంతో 11వ శతాబ్దంలో మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఆయన పేరు మీద పార్వతీ మహాదేవ నామేశ్వర దేవాలయాన్ని నిర్మించారు. ఇక్కడి శివలింగాలు బ్రహ్మసూత్రం కలిగి ఉండటం విశేషం. కాకతీయుల కాలంలో నిర్మించిన శివాలయాలకు మాత్రమే ఈ బ్రహ్మసూత్రం ఉంటుంది.

### ఎరకేశ్వర ఆలయ వృత్తాంతం

12వ శతాబ్దంలో రేచర్ల బేతిరెడ్డి నామేశ్వర ఆలయంలో పూజలు చేసి పరిసర ప్రాంతంలో సంచరిస్తుండగా.. వేటకు వచ్చిన ఎరుకల వ్యక్తి అక్కడ ఉన్న ఒకపెద్ద ఊడల మర్రిచెట్టు కింద సేద తీరుతున్నాడు. ఆ సమయంలో ఆ చెట్టు పైన ఉన్న పిట్టలు.. మరి కొన్నాళ్లకు ఈ చెట్టు కూలుతుందని దీని కింద అనంత నిధి నిక్షిప్తమై ఉందని మాట్లాడుకోవడాన్ని విన్నాడు. వీరు అడవిలో ఉండటం పక్షులతో సావాసం కారణంగా ఆ మాటలు ఎరుకల వ్యక్తికి అర్థంకావడంతో వేటగాడు స్పందించాడు. దీంతో ఆ పక్షులు ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే తల పగిలి చస్తావ్ అని శపిస్తాయి. ఇది గమనించిన బేతిరెడ్డి రాజు ఎరుకల వారిని విషయం చెప్పాల్సిందిగా కోరగా శాప భయంతో వేటగాడు సంకోచిస్తుండగా చెప్పకుంటే మరణ శిక్ష విధిస్తానన్నాడు. చెప్పినా చెప్పకపోయినా ప్రాణం పోతుందని భావించిన వేటగాడు రాజును ఓ కోరిక కోరతాడు. తన పేరున ఆలయం నిర్మిస్తే పక్షులు మాట్లాడుకున్న విషయం చెబుతానని రాజుతో అంటాడు. అప్పుడు రాజు అందుకు అంగీకరిస్తాడు. దీంతో పక్షులు ఏం మాట్లాడుకున్నాయో రాజుకు వివరించి ఆ ఎరుకలివాడు మరణిస్తాడు. కొంతకాలానికి ఆ మర్రి చెట్టు కూలి అక్కడ పెద్ద గొయ్యి ఏర్పడింది. అందులో 7 కొప్పెర్ల నిధి (ఆనాటి కొలతల ప్రకారం) బయటపడుతుంది. ఆ ధనంతో ఎరకేశ్వర ఆలయం నిర్మించారు. దానికి ఎరుకల వాని పేరు పెట్టినట్లు తెలుస్తోంది. అలాగే దీనికి మరో వృత్తాంతం కూడా ప్రచారంలో ఉంది. రేచర్ల బేతిరెడ్డి భార్య ఎరకసానమ్మ ఆలయం నిర్మించిందని ఆమె పేరు మీద ఎరకేశ్వరాలయం పేరు వచ్చిందని కొందరి విశ్వాసం. ఆలయ నిర్మాణానికి ముందు ఇక్కడ ఉన్న పెద్ద మర్రిచెట్టు ఊడలు పోసుకొని పెద్దగా విస్తరించడంతో ఈ గ్రామానికి పిల్లలమర్రి అని పేరు వచ్చింది.

### ఆలయ నిర్మాణ శైలి.. శిల్పకళా సౌందర్యం

నామేశ్వర ఆలయాన్ని చతురస్రాకారంలో, ఎరకేశ్వరాలయాన్ని శ్రీచక్రం ఆకారంలో రాతితో నిర్మించారు. ఇవి కాకతీయుల కాలం నాటి సంస్కృతిని, శిల్పసంపదను ప్రతిబింబిస్తున్నాయి. గర్భాలయం, అంతరాలయం తోరణాలు నల్లని (క్రిష్ణశిల) ఏకశిలతో నిర్మించడం విశేషం. ఈ ఆలయాల్లో శివలింగం ఎదురుగా నందీశ్వరుడు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎక్కడా లేని విధంగా నందిని ఆలయంపైన గోపురం ముందు ప్రతిష్టించారు. రేచర్ల రాజులు నాట్య కళాప్రియులు కావడంతో ఆలయాల్లో గర్భగుడి ఎదురుగా నందీశ్వరునికి బదులుగా నాట్యమండపం నిర్మించారు. నాట్యమండపం నిర్మాణానికి ఏర్పాటు చేసిన స్తంభాలపై చెక్కిన నాట్య శిల్పకళా రూపాలు సౌందర్యవంతంగా దర్శనమిస్తున్నాయి. ఈ స్తంభాల నుంచి సప్తస్వరాలు వినిపించేలా నిర్మించడం విశేషం.

### బ్రహ్మసూత్రంతో శివలింగం

సాధారణంగా అన్ని శివలింగాల మీద గీత ఉండదు కేవలం కాకతీయుల కాలంలో నిర్మించిన కొన్ని శివలింగాలకు మాత్రమే బ్రహ్మసూత్రం అనే గీత ఉంటుంది. బ్రహ్మసూత్రం ఉన్న ఆలయంలో ఒక్కసారి రుద్రాభిషేకం, జపం, ఇత్యాది పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే కోటి సార్లు చేసిన పుణ్యఫలం లభిస్తుందని, ఇలాంటి శివలింగాన్ని దర్శిస్తే జన్మ ధన్యమవుతుందని భక్తుల నమ్మకం.

### ధ్వంసమైన కళారూపాలు

వందల ఏళ్ల కిందట వచ్చిన అతిపెద్ద భూకంపం వల్ల శివలింగాలు ఉత్తరం వైపుగా ఒరిగాయి. ఆలయాలు కదలడంలో ఆలయ ప్రాకారాలు పైకప్పు జరిగిన ఆనవాళ్లు నేటికీ కనిపిస్తున్నాయి. నామేశ్వరాలయం నుంచి సూర్యాపేట బర్లపెంట బజార్‌లోని శ్రీఅన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం వరకు సొరంగ మార్గం ఉంది. భూకంపం ప్రభావంతో కాలక్రమేణా పూర్తిగా పూడిపోయింది. పిల్లలమర్రి గ్రామంలో ఉన్న విఘ్నేశ్వరాలయం కాలగర్భంలో కలిసిపోయింది.

### ఏటా శివరాత్రికి జాతర

శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పిల్లలమర్రిలో 5 రోజుల జాతర.. శివరాత్రికి ఒకరోజు ముందు ప్రారంభం అవుతుంది. మొదటి రోజు గణపతి పూజతో మొదలుకొని రెండోరోజు శివరాత్రి లింగోద్భవకాలంలో కల్యాణం, మూడోరోజు రథోత్సవం, నాలుగవరోజు అగ్నిగుండాలు, చివరి రోజున సాయంత్రం త్రిశూల స్నానం, ఏకాంత సేవ నిర్వహణతో జాతర ముగుస్తుంది.

### భారీగా భక్తుల రాక

సూర్యాపేటకు ఆనుకుని ఉండటం, విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారికి చేరువలో ఉండటంతో జాతర సమయంలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. చుట్టుపక్కల జిల్లాలతో పాటు తమిళనాడు రాష్ట్రం నుంచి కూడా భక్తులు రావటం విశేషం.

### పట్టించుకోని ప్రభుత్వం

ఈ ఆలయాలకు ఆదరణ కరువైంది. వర్షాకాలంలో నీళ్లు కారుతూ పాకురుపట్టింది. శిథిలావస్థకు చేరువలో ఉంది. ఆదాయం తక్కువగా ఉందని ఆర్థిక మిగులు బాటు లేదని ప్రభుత్వం దేవాదాయశాఖ పట్టించుకోకపోవడం శోచనీయం.

### ఆలయ ప్రాంగణంలో మంచినీటి బావులు..

ఇక్కడ మంచినీటి బావులకు ప్రత్యేక స్థానం ఉంది. 11వ శతాబ్దంలో రేచర్ల రాజులు బావులు తవ్వించారు. నాటి నుంచి నేటి వరకు అదే నీటితో అభిషేకాలు చేస్తున్నారు. కరువులోనూ ఈ బావులు ఎండకపోగా.. గ్రామస్తులు, రైతులు ఈ నీటిని తోడినా మళ్లీ అదే స్థాయిలోకి నీరు ఉండటం విశేషం. కరువు కాలంలో పక్కన ఉన్న మూసీ నది, చెరువులు అడుగంటినా ఈ బావి నీటిమట్టం తగ్గకపోవటం విశేషం.

### త్రికూటేశ్వరాలయం..

త్రికూటేశ్వరాలయం, సరస్వతీదేవి సమేత బ్రహ్మ దేవాలయాలను రేచర్ల బేతిరెడ్డి భార్య ఎరకసానమ్మ నామేశ్వర దేవాలయం ప్రాంగణంలోనే నిర్మించారు. త్రికుటేశ్వరాలయంలో మూడు శివలింగాలు ఒకే నందీశ్వరునితో ప్రతిష్టించారు. ఇక్కడి నంది ఉత్తరం వైపుగా తలతిప్పి ఉంటుంది. ఎడమ కన్నుతో దక్షిణ, పడమర ఆలయంవైపు కుడి కన్నుతో ఉత్తరం వైపు ఉన్న ఆలయాన్ని చూస్తున్నట్లుగా ఉంటుంది. అన్ని శివాలయాలలో ప్రాణమట్టాలు ఉత్తరంవైపుగా ఉంటాయి. కానీ ఈ త్రికుటేశ్వరాలయంలో మాత్రం ఎదురుగా ఉన్న ఆలయంలో ఉత్తరం వైపు, ఉత్తరం, దక్షిణం వైపు ఉన్న ఆలయాల్లో మాత్రం తూర్పువైపుగా ప్రాణమట్టాలు ఉన్నాయి.

### ప్రపంచంలోఈ విగ్రహం ఒక్కటే..

సరస్వతీదేవి సమేత బ్రహ్మ ఆలయంలో నెమలి వాహనంపై బ్రహ్మ సరస్వతీదేవి ఏకశిలపై ఒకే విగ్రహంగా దర్శనమిస్తారు. ప్రపంచంలో ఇలాంటి విగ్రహం ఇది ఒక్కటి మాత్రమే ఉండటం విశేషం. కవి పిల్లలమర్రి పినవీరభద్రుడు అమ్మవారిని దర్శించి కటాక్షం పొంది కవిగా ప్రసిద్ధి చెందాడని నానుడి. పిల్లలమర్రి గ్రామంలో పురాతన శ్రీచెన్నకేశవస్వామి ఆలయం, హనుమ ఆలయాలు కూడా ఉన్నాయి.

### ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

పిల్లల మర్రి ఆలయాలకు 12 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిపై వచ్చే ధనాన్ని వెచ్చించి ధూపదీప నైవేద్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. విజయవాడ-హైదరాబాద్ రహదారికి ఖమ్మం బైపాస్‌కి పిల్లలమర్రి గ్రామం మీదుగా లింక్ రోడ్డు వేస్తే భక్తుల రాకపోకలకు, ఆలయాభివృద్ధికి దోహదపడుతుంది. భక్తుల కోసం వసతి గృహాలు కట్టిస్తే బాగుంటుంది. వర్షాకాలంలో నీరు కారి ఆలయ పైకప్పు ప్రాకారాలు పాకురు పడుతున్నాయి. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి.

# వాణిజ్య ఒప్పందంపై రోడ్‌మ్యాప్ సిద్ధం

### విధివిధానాలు అధికారికంగా ఖరారు
### ప్రధాని మోదీ అప్రూవల్ రేటింగ్స్ చూస్తే నాకు అసూయగా ఉంది
### అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్




జైపూర్: భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా నానాటికీ పెరుగుతోందని, ఆయనను చూస్తే అసూయగా ఉందని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ చెప్పారు. మోదీ ప్రభుత్వాన్ని కొందరు విమర్శిస్తున్నప్పటికీ ఆయన పేరు ప్రతిష్టలు మరింత ఇనుమడిస్తున్నాయే తప్ప ఎక్కడా తగ్గడం లేదన్నారు. అంతర్జాతీయంగా మోదీకి లభిస్తున్న అప్రూవల్ రేటింగ్స్ తనకు అసూయ కలిగిస్తున్నాయని, ఈ విషయం సోమవారం నేరుగా మోదీకే చెప్పానని వెల్లడించారు. ‘మోదీ స్పెషల్ పర్సన్’ అని ప్రశంసించారు. మంగళవారం రాజస్తాన్ రాజధాని జైపూర్‌లో రాజస్తాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఓ సదస్సులో వాన్స్ ప్రసంగించారు. ప్రధానంగా ఇండియా-అమెరికా సంబంధాలపై మాట్లాడారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో తుది ఒప్పందంపై రోడ్‌మ్యాప్ సిద్ధమైందని ప్రకటించారు. రోడ్‌మ్యాప్‌పై విధివిధానాలను ఇరు దేశాలు అధికారికంగా ఖరారు చేశాయని వెల్లడించారు. భారతదేశ ఉత్పత్తులపై విధించిన 26 శాతం ప్రతీకార సుంకాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 90 రోజులపాటు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. వాణిజ్య ఒప్పందంపై రోడ్‌మ్యాప్ సిద్ధం కావడం డొనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీల విజన్ వాస్తవరూపం దాల్చే విషయంలో ఒక కీలకమైన ముందడుగు అని వాన్స్ అభివర్ణించారు. భారత్-అమెరికా సంయుక్తంగా ప్రగతి సాధించాలని ట్రంప్ కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ ‘కొరుకుడుపడని కఠినమైన సంధానకర్త’ అని అభివర్ణించారు. ఆయనతో బేరం తేల్చడం అంత సులభం కాదన్నారు. అందుకే అమెరికా ఆయనను గౌరవిస్తోందని వ్యాఖ్యానించారు.

### మిత్రుడిగా వచ్చా..

తాను ఇండియాకు నీతిబోధలు చేయడానికి రాలేదని, ఒక భాగస్వామిగా, మిత్రుడిగానే వచ్చానని జె.డి.వాన్స్ అన్నారు. ఏ పని ఎలా చేయాలో ఇండియాకు నేర్పే ఉద్దేశం తనకు లేదన్నారు. గతంలో అమెరికా ప్రభుత్వాలు భారత్‌కు నీతి పాఠాలు బోధించేందుకు ప్రయత్నించేవని, భారత్‌ను చౌకగా కార్మిక శక్తి లభించే దేశంగానే చూసేవారని చెప్పారు . ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయిందని పేర్కొన్నారు. అమెరికా ఉత్పత్తులను మరింత అధికంగా కొనుగోలు చేయాలని భారత్‌కు విజ్ఞప్తిచేశారు. అమెరికా ఇంధన, రక్షణ ఉత్పత్తులు, పరికరాలను ఎక్కువగా కొనుగోలు చేయాలన్నారు. రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. టెక్నాలజీ, రక్షణ, వాణిజ్యం, ఇంధనం వంటి వేర్వేరు కీలక రంగాల్లో భారత్, అమెరికా కలిసికట్టుగా పనిచేస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా ‘ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం’పై ఇరుదేశాలు చర్చలు కొనసాగిస్తున్నాయని తెలిపారు.

### ఇవాన్ ఇండియాలోనే ఉంటానన్నాడు

ప్రధాని మోదీ తమకు చక్కటి ఆతిథ్యం ఇచ్చారని జె.డి.వాన్స్ ఆనందం వ్యక్తంచేశారు. మోదీ ప్రేమానురాగాలు తమ కుటుంబాన్ని ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా తమ ముగ్గురు పిల్లలకు మోదీ ఎంతో ఆత్మీయులయ్యారని తెలిపారు. మోదీ ఇచ్చిన విందు తన కుమారుడు ఇవాన్‌కు ఎంతోగానో నచ్చిందని, ఇండియాలోనే ఉండిపోవాలని కోరుకుంటున్నట్లు ఇవాన్ తనతో చెప్పాడని అన్నారు. తన పిల్లలకు డొనాల్డ్ ట్రంప్‌తో ఏర్పడిన అనుబంధం ఇప్పుడు మోదీతోనూ ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇండియాలో తన కంటే తన భార్య ఉషా చిలుకూరికే గొప్ప ఆదరణ లభిస్తోందని వాన్స్ చమత్కరించారు.

### అంబర్ కోట సందర్శన

వాన్స్ తన భార్య ఉషా చిలుకూరి, ముగ్గురు పిల్లలతో కలిసి మంగళవారం ఉదయం రాజస్తాన్‌లోని చరిత్రాత్మక అంబర్ కోటను సందర్శించారు. వాన్స్ కుటుంబానికి రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఉప ముఖ్యమంత్రి దియా కుమారీతోపాటు అధికారులు సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. చక్కగా అలంకరించిన ఏనుగులు, తీర్చిదిద్దిన రంగవల్లులు, జానపద నృత్యాలతో అమెరికా ఉపాధ్యక్షుడికి ఆత్మీయ స్వాగతం లభించింది. చందా, మాలా అనే రెండు ఏనుగులు తొండాలు ఎత్తి వాన్స్ కుటుంబానికి స్వాగతం పలికాయి. రాజస్తానీ సంప్రదాయ జానపద నృత్యాలు అలరించాయి.

# ప్రాజెక్టు..హిందూత్వ!



దేశవ్యాప్తంగా ప్రజలందరికీ ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశాన వాటికలకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ ఆదివారం తన అలీగఢ్ పర్యటనలో ఇచ్చిన పిలుపు రాజ్యాంగాన్ని సవాల్ చేయడమే అవుతుంది. సంఘ్ మూల సిద్ధాంతం హిందూ రాష్ట్ర స్థాపన దిశకు నడిపించడంగా పరిగణించాలి. భగవత్ విద్వేష వ్యాఖ్యలను రాజ్యాంగాన్ని ఆమోదించే, లౌకిక, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలి. దేశంలో మత విభజనకు ఒడిగట్టి భగవత్ ఇంతగా బరితెగించి విషం కక్కడం మోడీ ప్రభుత్వ అండతోనే సాధ్యమవుతుంది. దేశ సమైక్యతకు, సమగ్రతకు విఘాతం కలిగించే వారిపై దేశ ద్రోహం వంటి కఠిన సెక్షన్ల కింద కేసులు పెట్టి జైలుకు పంపాలి. భగవత్‌పై అది జరగలేదంటేనే బీజేపీ, మోడీ ప్రభుత్వ మద్దతు ఏ స్థాయిలో ఉందో తేటతెల్లమవుతోంది. భారత దేశం విభిన్న మతాలు, కులాలు, జాతుల సమాహారం. భిన్నత్వంలో ఏకత్వం మన సంస్కృతి, సంప్రదాయం, వారసత్వం. ఈ సామాజిక వైవిధ్యంగానే లౌకిక రాజ్యంగా భారత్ అవతరించింది. రాజ్యాంగ స్వరూపానికి అదే పునాది. ఆసేతు హిమాచలం ప్రజలందరినీ దండలో దారంలా కలిపి ఉంచుతున్నదిదే. ఈ వ్యవస్థను విధ్వంసం చేయాలన్నది సంఘ్ చిరకాల వాంఛ. దానిలోనుంచి పుట్టినదే తాజాగా భగవత్ నోటినుంచి ఆవిష్కృతమైన విద్వేష ‘సందేశం’. ఆరెస్సెస్‌కు బీజేపీ రాజకీయ విభాగం అన్నది బహిరంగ రహస్యం. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక సంఘ్ మార్గదర్శకత్వంలోనే ప్రభుత్వం పని చేస్తోందనడానికి కేబినెట్ కూర్పు సహా పలు దృష్టాంతాలు కనిపిస్తాయి. ఎప్పటికప్పుడు నాగపూర్‌లోని సంఘ్ హెడ్‌క్వార్టర్‌కు ప్రోగ్రెస్ రిపోర్టులను సమర్పించి దిశా నిర్దేశాలను స్వీకరించడం తెలిసిందే. బీజేపీ సర్కారు రెండవ తడవ పాలనా పగ్గాలు చేపట్టిన వెంటనే 370 ఆర్టికల్‌ను రద్దు చేసినా, మూడోసారి పీఠం ఎక్కాక ముస్లింల లక్ష్యంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని బుల్డోజ్ చేసినా సంఘ్న దీర్ఘకాలిక హిందూ రాజ్యస్థాపన ప్రాజెక్టులో భాగమే. ఒకే దేశం- ఒకే ఎన్నిక, ఒకే దేశం- ఒకే భాష, ఏక రూప పౌరస్మృతి, నూతన విద్యా విధానం.. ఇటువంటివన్నీ ఆరెస్సెస్ కర్మాగారంలో తయారైనవే. జమిలి ఎన్నికలనే తీసుకుంటే తమకు లోక్‌సభలో, రాజ్యసభలో మెజార్టీ లేకపోయినా ఆర్ఎస్ఎస్ అభిలాషకను గుణంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)వరకు వెళ్లింది. ఆరెస్సెస్ రెండవ చీఫ్ గోల్వాల్కర్ తన సైద్ధాంతిక గ్రంథంలో ఒకే ఎన్నిక ప్రతిపాదన చేశారు. ఆ తోవకు మోడీ సర్కారు ప్రయత్నాలు ముమ్మరం కావిస్తోంది. ఈ మధ్యనే మోహన్ భగవత్ మసీదులను కూల్చి దేవాలయాలు నిర్మించడం, మసీదు లోపల శివలింగాలను కనుగొనడం మాను కోవాలని తమ శాఖలకు సూక్తి ముక్తావళి పఠించారు. అయోధ్య అనేది ప్రత్యేక పరిస్థితుల్లో తీసుకున్నదని, అది విజయవంతమైందని సెల విచ్చారు. అంతలోనే ప్రజలందరికీ ఒకే గుడి, బడి, వల్లకాడు అంటున్నారు. ఆరెస్సెస్‌ది రెండు నాల్కల విధానమని, గోముఖ వ్యాఘ్రమని ఈ ఉదంతంతో రూఢ అవుతుంది. అయోధ్యపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చినప్పుడు, తదుపరి వంతు మథుర, కాశీ అన్నారు. ఇటీవలనే జైపూర్ దర్గా హిందువులదన్న వివాదం లేవదీశారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో మసీదు కింద ఆలయం ఉందని సర్వే పేరిట నానా యాగీ చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులం మన దేశంలో వేల ఏళ్లుగా వేళ్లూనుకుంది. హిందూ మత రాజ్య స్థాపనకు కులం అవరోధమని ఆరెస్సెస్ ఎప్పుడో గుర్తించింది. కుల విభేదాలొద్దని భగవత్ చెప్పే సుద్దులు తన లక్ష్య సాధనలోనివే. జాతీయ ఐక్యత, సామాజిక ఏకత్వం, సామూహికంగా హిందూ పండగల నిర్వహణ..ఇవన్నీ హిందూ రాష్ట్ర ప్రాజెక్టులోనివే. తన వందేళ్ల ప్రస్థానంలో వీటినే ఆరెస్సెస్ నమ్ముకొని అవకాశం చిక్కినప్పుడల్లా వాటిపై కేంద్రీకరించి పని చేస్తోంది. భగవత్ విద్రోహ వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి. కేంద్రంలో మోడీ మనుగడకు భుజం కాసే పార్టీలు తమ వైఖరి చెప్పాలి. దేశ ఐక్యతను సవాల్ చేస్తున్న సంఘ్‌ను ఒంటరి చేసి దోషిగా నిలబెట్టేందుకు లౌకిక, ప్రజాస్వామిక వాదులు నడుం కట్టాల్సిన సమయమిది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com